సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం । 18 । డిసెంబర్ । 2024 । పేజీలు : 19



తండావాసులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

అసెంబ్లీలో మాట్లాడిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



2 లో




# కసరత్తు...!

## పంచాయతీ రాజ్ చట్టంలో సవరణ పై ప్రభుత్వం నజర్

## సర్పంచ్, కార్యదర్శికి జాయింట్ చెక్ పవర్ ?

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 17: పంచాయతీ రాజ్ చట్టంలో సవరణకు ప్రభుత్వం కసరత్తు చేయనున్నట్లు చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్, ఉప సర్పంచ్ చెక్ పవర్ విషయంలో కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు సమాచారం. సర్పంచ్ , కార్యదర్శికి మళ్లీ జాయింట్ చెక్ పవర్ కల్పించే అవకాశం ఉందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. 2018 లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టంలో మార్పులు చేసి సెక్రటరీ స్థానంలో ఉప సర్పంచ్ కు జాయింట్ చెక్ పవర్ ఇచ్చింది. దీంతో చాలా మిగతా 2లో..

యువకుడి ప్రాణాలు బలిగొన్న

## ఆన్ లైన్ బెట్టింగ్

లక్షల్లో బెట్టింగ్ పెట్టి అప్పుల పాలైన యువకుడు

తీవ్ర మనస్థాపానికి గురై

పురుగుల మందు తాగి ఆత్మహత్య

ఇద్దరు కొడుకులను కోల్పోయి

తీవ్ర విషాదంలో కుటుంబం

2 లో



## అధికార బలంతో రైతులను మోసం చేసే కుట్ర

పలిమెల రైతుల భూములు అన్యాక్రాంతం

మంత్రి అనుచరుల పేరిట దొంగ పట్టాలు

ఈనెల 10న దక్కన్ సిమెంట్ కంపెనీకి బదలాయింపు

మంత్రి సోదరుడికి దక్కన్ సిమెంట్ కంపెనీలో వాటాలు

అధికార దుర్వినియోగం చేస్తున్న మంత్రి

రైతులకు న్యాయం చేసే వరకు పోరాడుతాం

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి (పలిమెల) డిసెంబర్ 17 మేజర్ న్యూస్: నియోజక వర్గంలో రైతులను మోసం చేసే కుట్ర కొనసాగు తుందని మంత్రి శ్రీధర్‌బాబు తన తమ్ముడు శ్రీనుబాబుకు దక్కన్ సిమెంట్ కంపనీలో వాటాల కోసం మారుమూల పలిమెల రైతుల భూములను అన్యాక్రాంతం చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంగళవారం పలిమెల మండలంలోని బాధిత రైతుల భూములను సందర్శించారు. ఈ మిగతా 2లో..

సీఎం గారూ.. ఇచ్చిన మాట

## నిలబెట్టుకోండి

మా ఉద్యోగాలు క్రమబద్ధీకరించండి

వారానికి చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

7 లో



# కసరత్తు..!

మొదటి పేజీ తరువాయి..

పంచాయతీల్లో సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు మధ్య విభేదాలు తలెత్తి అభ వృద్ధి పనుల పై పడింది. ఈ గొడవలు చినికి చినికి గాలి వానాలా మారి గ్రామాల్లో సర్పంచులు, ఉప సర్పంచులు ఒకరి పై ఒకరు కేసులు పెట్టుకునే వరకు వెళ్లింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్, ఉప సర్పం చ్ చెక్ పవర్ విషయంలో కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు సమాచారం. మళ్లీ సర్పంచ్ , కార్యదర్శికి జాయింట్ చెక్ పవర్ కల్పించే అవకాశం ఉంద నే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకునే నిర్ణయం పై గ్రామాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

### ఇద్దరు పిల్లల నిబంధన ....

ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తి వేయాలనే డిమాండ్ తెర పైకి వస్తుండడంతో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తి వేసే చాన్స్ ఉందనే చర్చ జరుగుతుంది. ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులని పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని అమలు చేసింది. స్థానిక సంస్థల్లోనే పంచాయతీ రాజ్‌లకు ఒక రకంగా , మున్సిపాలిటీలకు మరో రకంగా చట్టాలుండడం పై విమర్శలు రావడమే కాకుండా మున్సి పాలిటీ లకు లేని నిబంధన పంచాయతీ లకు ఎందుకని పలువురు ప్రజా ప్రతినిధులు , నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్లుతున్నారనే వ్యాఖ్య లు వ్యక్తం అవుతున్నాయి. దీంతో ఎంత మంది పిల్లల నిబంధన ఎత్తి వేయాలనే డిమాండ్ తెర పైకి తీసుకొచ్చారనే చర్చ నెలకొంది. ఇద్దరు పిల్ల ల నిబంధన ఎత్తి వేయాలనే డిమాండ్ తెరపైకి తీసుకొచ్చారు. దీంతో ప్ర భుత్వం ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తి వేయాలని నిర్ణయానికి వచ్చినట్లు పార్టీ నేతలు పేర్కొంటున్నారు. అదేవిధంగా సమగ్ర కుటంబ, రాజకీయ , ఆర్థిక స్వరే పూర్తయిన వెంటనే బీసీ జనాభా లెక్కించి రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారని, అదే సమయంలో పంచాయతీ రాజ్ చట్టంలో సవరణలు చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం

## తండావాసులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

### అసెంబ్లీలో మాట్లాడిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట,17డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట మున్సిపాలిటీ లోని తండా వాసులను అన్ని విధాలు గా ఆదుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు. మంగ ళవారం అసెంబ్లీలో మాట్లాడుతూ మున్సిపాలిటీ నుంచి వాసులను తొలగించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటానని నేను నా అసెంబ్లీ ఎన్నికల సమయంలో తండావాసులకు తాను మాటిచ్చానని చెప్పారు.నా వర్ధన్నపేట నియోజకవర్గ గత పది సంవత్సరాలలో అభివృద్ధికి నోచుకోలేదని ప్రభుత్వం నా నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించి నాకు ఎక్కువ నిధులు కేటా యించాలని అసెంబ్లీలో స్పీకర్ ద్వారా ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, మంత్రులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు.

## మహిళ మృతికి కారణమైన వ్యక్తి అరెస్టు




టేకుమట్ల డిసెంబర్17 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని అసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన స్రవంతి అనే అమ్మాయిని గోరుకొత్తపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్ తో పెళ్లి జరిగినది, స్రవంతి, సాయికుమార్లు మంచిగానే కలిసి ఉండేవారు వాళ్లకి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఈమధ్య కాలంలో స్రవంతికి టేకుమట్ల గ్రామానికి చెందిన మచ్చ రాకేష్ తో పరిచయం కాగా అట్టి పరచయాన్ని ఆసరాగా చేసుకొని మచ్చ రాకేష్ స్రవంతిని బ్లాక్ మెయిల్ చే సి తరచుగా ఇబ్బందులకు గురి చేసేవాడు. తేదీ 6 12 2024న మచ్చ రాకేష్ గోరుకొత్తపల్లిలోని స్రవంతి వాళ్ళ ఇంటికి వెళ్లి స్రవంతిని నాతో రమ్మని గొడవ చేసి స్రవంతి మామను కొట్టి పారిపోయి వచ్చినాడు అని ఇట్టి విషయంలో స్రవంతి నీ స్రవంతి భర్త సాయికుమార్ ఆశీరెడ్డి పల్లికి తీసుకువచ్చి వదిలి వెళ్ళినాడు. మచ్చ రాకేష్ రెండు కుటుంబాల మధ్యలో చిచ్చుపెట్టి స్రవంతి ఆత్మహత్యకు కారణమైనాడు మచ్చ రాకేష్ ఈరోజు ఉదయం టేకుమట్లలో అతని ఇంటి వద్ద అరెస్టు చేసి రిమాండ్ కు పంపినామని సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ తెలిపినారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ గోగికార్ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# అధికార బలంతో

# రైతులను మోసం చేసే కుట్ర



మొదటి పేజీ తరువాయి..

సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధిత రైతులతో కలిసి పుట్ట మధు మాట్లాడారు. పలిమెల మండలంలోని బోడాయిగూడెం, పంకెన, పలిమెలకు సంబంధించిన సుమారు 300 మంది రైతులు తాత తండ్రుల నుండి కాస్తులో ఉండి పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న భూములు శ్రీధర్బాబు ముఖ్య అనుచరులకు 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో శ్రీధర్బాబు విప్గా ఉన్న సమయంలో 300 ఎకరాల వరకు మహ్మద్ కమాలుద్దీన్ అనే వ్యక్తి ద్వారా మంథని రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఆరోపించారు. 2024లో గెలిచిన తర్వాత పరిశ్రమల మంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత తన అనుచరుల పేరిట ఉన్న భూములను సుమారు 200 ఎకరాల వరకు ఈ నెల 10వ తేదీన దక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కంపనీ పేరు మీదకు మార్పించారని పేర్కొన్నారు. ప్రతిగా దక్కన్ సిమెంట్ కంపనీలో ఆయన సోదరుడు శ్రీనుబాబుకు 50 శాతం వాటా ఒప్పందం చేసుకున్నారని, తన తమ్మునికి సిమెంట్ కంపనీలో వాటా కోసం ఎస్సీ, ఎస్టీ రైతుల భూములను లాగేసుకోవడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బాధిత రైతులను పోలీసులతో బెదిరించి సదరు భూములను సిమెంట్ కంపనీకి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, సిమెంట్ కంపనీ పేరిట రిజిస్ట్రేషన్ చేసిన భూముల రిజిస్ట్రేషన్ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత రైతుల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తే పలిమెల మరో లగచర్ల అవుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పరిశ్రమల మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాడని ప్రజలు ఆశిస్తే ఈయన మాత్రం ఉన్న భూములకు ఎసరు పెట్టాడని విమర్శించారు. ఒక్క వ్యక్తి 2008లో 300 ఎకరాలు ఎలా రిజిస్ట్రేషన్ చేశాడని, అసలు ఆ భూములకు కమాలుద్దీన్ వారసుడకే కాదని మంత్రి విప్గా ఉన్న సమయంలో అధికార దుర్వినియోగం చేశారని అన్నారు.. మంథని ప్రాంత ప్రజలు మేల్కొని శ్రీధర్బాబు నక్క వినయాలను గుర్తించాలని కోరారు. రైతులకు క్షమాపణ చెప్పి మంత్రి తిరిగి రైతులకు భూమిని బదలాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేసి మరో భూపోరాటం సాగించక తప్పదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో పలిమెల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, జోడు శ్రీనివాస్, రామిళ్ళ కిరణ్, లింగపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకాని సడవలి, నాయకులు అంకరి ప్రకాష్, నరివెద్ది శ్రీనివాస్, రాకేష్, కుమ్మరి సారయ్య, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ప్రాణాలు బలిగొన్న ఆన్ లైన్ బెట్టింగ్



వర్ధన్నపేట,17డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య): ఆన్ లైన్ బెట్టింగ్ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది.పట్టి గేమ్ ద్వారా పరిచయమైన ఓ యువకుడు ఆన్ లైన్ బెట్టిం గుల జూదంలోకి దించాడు.అతగాడి మాటలు నమ్మి ఓ యాప్ ద్వారా రూ.లక్షల్లో బెట్టింగ్ పెట్టిన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలానికి చెందిన ఓ యువకుడు అప్పులపాలై మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన కుటుంబంలో తీరని విషాదాన్ని మిగిలించింది.బాధిత కుటుంబం,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వర్ధన్నపేట మండలంలోని బండౌతపురం గ్రామానికి చెందిన మరుపట్ల సోమయ్య-యాకమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు.పెద్దకుమారుడు ఆశీర్వాదం కరోనా సమయంలో మృతిచెందగా,చిన్న కుమారుడు మరుపట్ల హనూక్ (30) గ్రామంలోని పెట్రోల్ పంపులో పనిచేస్తున్నాడు.కూలీ నాలీ చేసుకుని జీవించే ఆ కుటుంబంలో ఆన్ లైన్ బెట్టింగ్ తీరని విషాదాన్ని నింపింది.పెద్దకుమారుడు చనిపోయిన బాధలో నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తల్లిదండ్రులకు హనూక్ ఆత్మహత్య గుండెకోతనే మిగిల్చింది.కొన్ని నెలలుగా హనూక్ ఆన్ లైన్ లో ఓ యాప్ లో బెట్టింగ్ పెట్టడం ప్రారంభించాడు.పెట్టిన డబ్బుకు రెట్టింపు వస్తుండటం తో మరింత ఆశతో రూ.లక్షల్లో బెట్టింగులు పెట్టడం ప్రారంభించాడు. ఇలా సుమారు రూ.లక్షల వరకు అప్పులు కావడంతో వాటిని తీర్చలేక తీవ్ర ఒత్తి డికి గురైన హనూక్ సోమవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సా యంత్రం మృతి చెందాడు.దీంతో మూడేళ్ల వ్యవధిలో ఇద్దరు కుమారులను కోల్పోయిన ఆ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

### పట్టీ గేమ్ ద్వారా పరిచయమై

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైజాగ్ కు చెందిన ఓ యువకుడికి మరుపట్ల హనూక్ పట్టీ గేమ్ ద్వారా పరిచయమైనట్లుగా మృతుని స్నేహితులు చెబుతు న్నారు.హనూక్ ఖాళీ సమయాల్లో పట్టీ గేమ్ అడుతుండేవాడని,అందులో పరిచయమైన ఓ వ్యక్తితో గేమ్ ఆడేవాడని అలా పరిచయమైన ఆ వ్యక్తితో చాలా సన్నిహితంగా మాట్లాడేవాడని చెబు తున్నారు.ఈ క్రమంలోనే ఏపికి చెందిన ఆ వ్యక్తి హనూక్ ను ఆన్ లైన్ బెట్టింగ్ వైపు మళ్లించాడని, డబ్బులు చాలా సంపాదించవచ్చని చెప్పడంతో ఆశపడిన హనూక్ డబ్బులు పెట్టడం ప్రారంభిం చాడు.ఇలా యాప్ లోనే కాకుండ వైజాగ్ కు చెందిన వ్యక్తికి కూడా ఫోన్ పే ద్వారా డబ్బులు పంపి బెట్టింగులు పెట్టించేవాడని చెబుతున్నారు. ఇలా డబ్బులు ఎక్కువ మొత్తంలో తీసుకున్న ఏపీకి చెందిన వ్యక్తి చివరకు హనూక్ కు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టడం ప్రారంభించాడని, దీంతో ఓసారి హనూక్ వైజాగ్ వెళ్లి తన డబ్బులు తనకు ఇవ్వాలని గొడవ పెట్టుకోవడంతో కొంత నగదు ఇచ్చినట్లు తెలుస్తోంది.వీరిద్దరి మధ్య లావా దేవీలతో పాటు ఇతర కారణాలు కూడా ఆత్మహత్యకు కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు.ఆదివారం కూడా హనూక్ ఆన్ లైన్ ద్వారా వైజాగ్ కు చెందిన వ్యక్తికి రూ.ఐఐ వేలు పంపినట్లు అతడి స్నేహితులు చెబుతున్నారు. అయితే హనూక్ ఆత్మహత్య విషయం తమ దృష్టికి వచ్చిందని,ఎలాంటి రాత పూర్వక పిర్యాదు అందలేని వర్ధన్నపేట పోలీసులు చెబుతున్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం చదువు పై శ్రద్ధ తీసుకోవాలి

**కామన్ డైట్ మెనూని పక్కాగా అమలు చేయాలి**

**గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ శర్మ**

**వసతుల కల్పనపై సంతృప్తి**

**మౌలిక వసతులు కల్పనకు నిధులు మంజూరు కు ప్రతిపాదనలు**

చిట్యాల, డిసెంబర్ 17 మేజర్ న్యూస్: గురుకుల పాఠశాల విద్యార్థుల చదువు ఆరోగ్యంపై సిబ్బంది దృష్టి సారించాలని, కామన్ డైట్ మెనూని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్యులను విద్యార్థుల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో బాలికలకు అందిస్తున్న వసతులు, విద్యార్థుల ఆహార మెనూ, వంట గది, స్టోర్ రూం, డైనింగ్ హాల్ లను, వి ద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్న భోజనం ను పరిశీలించి, కామన్ డైట్ మెనూని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ఇటీవల ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకటే కామన్ డైట్ అమలు చేస్తున్నదని, రోజు



వారి అందించే డైట్ వివరాలు ఫ్లెక్సీ ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల నుంచి భోజన నాణ్యతపై ఫీడ్ బ్యాక్ తీసుకుని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని తెలిపారు. పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు.



పాఠశాల ఆవరణలో కొంత స్థలం కాలిగా ఉందని అందులో పి చ్చి మొక్కలు పెరుగుతున్నాయని చదును చెయ్యించాలని ప్రిన్సిపల్ గోల్కొండ భిక్షపతి కోరగా స్పందించిన కలెక్టర్ చదును చేసేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. గురుకుల పాఠశాలలో లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ తనిఖీ లో స్థానిక సంస్థల అదనపు కలెక్ట ర్ విజయలక్ష్మి, ఆర్డీవో మంగీలాల్, తహసిల్దార్ న ల్లబెల్లి హేమ, ఎంపీడీవో జయశ్రీ, ప్రిన్సిపాల్ భిక్షపతి గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు పాఠశాలను సందర్శించి మౌలిక సదుపాయాలు కల్పనకు సీసీ రోడ్డు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ సిస్టం, 15 టాయిలెట్స్, రెండు బోర్ వెల్స్ వరద



నీరు డైనింగ్ నీరు వెళ్లడానికి కాల్వలను నిర్మాణం గ్రౌండ్ లెవెల్ చేయడానికి ఎస్టిమేట్లను తయారు చేసి కలెక్టర్ కు అందజేయనున్నట్లు పీఆర్ ఏఈ అరుణ తెలిపారు.




# గ్రామీణ యువత ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**సిటీ స్టేడియంలో సీఎం కప్ పోటీలను వర్చువల్ గా ప్రారంభించిన మంత్రి**

**క్రీడాజ్యోతి ని వెలిగించిన కలెక్టర్ డా సత్య శారద,అదనపు కలెక్టర్**

వరంగల్ ప్రతినిధి డిసెంబర్17 మేజర్ న్యూస్(సూర్య) : గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడా ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించి ఒలింపిక్స్ లో పథకాలు సాధించాలనే లక్ష్యంతో సీఎం కప్ ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం వరంగల్ సిటీ స్టేడియంలో సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలను మంత్రి కొండా సురేఖ వర్చువల్ గా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,వర్చువల్ ద్వారా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి,అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా గ్రామీణ,పట్టణ క్రీడాకారులను జాతీయ,అంతర్జాతీయ స్థాయి పోటీలలో తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వయంగా క్రీడాకారుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం కల్పిస్తూ, బడ్జెట్లో క్రీడలకు 375 కోట్ల రూపాయలు కేటాయించిందని మంత్రి అన్నారు.మొత్తం నాలుగు అంచెల్లో(గ్రామీణ ,మండల ,జిల్లా, రాష్ట్ర) పోటీలు జరుగుతున్నాయని తెలిపారు. వరంగల్ జిల్లాలోని 13 మండలాల్లోని దాదాపు 6000 మంది క్రీడాకారులకు గ్రామీణ, మండల,మునిసిపల్ స్థాయిల్లో పలు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా జిల్లా స్థాయికు ఎంపికైనారని అన్నారు.పారా ఒలింపిక్ క్రీడల్లో జాతీయ పథకాన్ని ఎగరవేసిన దీప్తి జీవన్ జ్యోతిని,జిల్లాకు వన్నె తెచ్చిన మరో ఎంతో మంది క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి, ఏకాగ్రతకు,పోటీ తత్వానికి పెంచడానికి ఉపయోగపడతాయని అన్నారు. క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమని,ఓడిపోయిన వారు నిరుత్సాహ పడొద్దని,ముఖ్యంగా కోచ్ లు ఓడిపోయిన క్రీడాకారులకు మానసిక స్థైర్యం కల్పించాలని మంత్రి సూచించారు.






**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ**

గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు,గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు,రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని అన్నారు.ఈరోజు నుండి 21 వ తేదీ వరకు వరంగల్ లోని ఓ సిటీ స్టేడియంలో చింతల్ మైదానంలో 36 క్రీడాంశాల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచి, రాష్ట్ర స్థాయిలో అధిక పతకాలు సాధించి వరంగల్ జిల్లాను అగ్రగామిగా నిలపాలని



కోరారు.వర్చువల్ ద్వారా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లో రాణిస్తేనే జీవితంలో ఎదుగుతారని అన్నారు.విద్యార్థి రోజూ నడక,పరుగు వ్యాయామం చేస్తేనే ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు.జిల్లా స్థాయి పోటీల్లో ఎంపికై క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,జిల్లా పశుసంవర్ధక అధికారి బాలకృష్ణ,జిల్లా యువజన క్రీడల అధికారి సత్య వాణి,జిల్లా అధికారులు,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాస్ యాదవ్ జిల్లా అధ్యక్షులు వెంకటరమణ కార్యదర్శి ధనరాజ్ పుశు, పీఈటీలు, కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట



హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: క్రీడలలో రాణించేలా క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంగళవారం హనుమకొండ జేఎన్ఎస్ లో చీఫ్ మినిస్టర్స్ కప్ -2024 జిల్లా స్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలను రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. జిల్లాస్థాయిలో వివిధ క్రీడాంశాలలో పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడలలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర బడ్జెట్లో రూ. 375 కోట్లను కేటాయించారని పేర్కొన్నారు.హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు అనేవి సహజమని అన్నారు. క్రీడల్లో పాల్గొని స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడలలో అత్యుత్తమ ప్రతిభతో హనుమకొండ జిల్లా పేరును నిలబెట్టాలన్నారు. వరంగల్ జిల్లాతోనూ పోటీపడాలన్నారు. వివిధ క్రీడల్లో క్రీడాకారులు రాణించి హనుమకొండ జిల్లా పేరును తెలంగాణ రాష్ట్రంలో మార్మోగేలా తీసుకురావా లన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాగా క్రీడాకారులను మేయర్ తదితరులు పరిచయం చేస్తున్నారు. హ్యాండ్ బాల్ ఆడి జిల్లా స్థాయి క్రీడా పోటీలను మేయర్ లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా అధికారి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.








### అవినీతి అక్రమాలకు, భూకబ్జాలకు వ్యతిరేకంగా

## యువత ఉద్యమించాలి

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట ,డిసెంబరు 17, మేజర్ న్యూస్ (సూర్య):సమాజంలో పెరిగిపోతున్న అవినీతి అక్రమాలకు, ప్రభుత్వ భూముల కబ్జాలకు వ్యతిరేకంగా పేదలను సమీకరించి యువత పోరాడాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో పట్టణ యూత్ సమావేశం బాధ్యులు బండారి మల్లేష్ అధ్యక్షతన నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగింది.అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పెరిగిన జనాభా కనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన పాలకులు పెట్టుబడి దారి వర్గాల కనుసన్నల్లో పనిచేస్తూ పాశ్చాత సంస్కృతిని పెంపొందిస్తూ విచ్చలవిడిగా మత్తు పానీయాలను డ్రగ్స్ అశ్లీల చిత్రాలను ప్రోత్సహిస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తూ చెడు వ్యసనాల వైపు మళ్లిస్తున్నారని ఈ క్రమంలో యువత శక్తి మొత్తం నిర్వీర్యం అవుతున్నదని మరోవైపు అర్హులైన ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ అసైన్డ్ భూములను అంగ అర్థ బలం కలిగిన వ్యక్తులు ప్రభుత్వ అండదండలతో ఆక్రమించుకొని యదేచ్చగా అమ్మకాలు కొనుగోలు చేపడుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నిలువ నీడ లేక పేదలకు వైపు ఇంటి స్థలాలు ఇండ్ల కోసం ఎదురు చూస్తుంటే విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేసి కోట్లు గడిస్తున్న వారికే ప్రభుత్వ యంత్రాంగం అండగా నిలుస్తున్నదని ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ భూముల రక్షణకు యువతలో చేతన నింపేందుకు ప్రభుత్వ ఆస్తుల రక్షణకు పోరాటాలను నిర్మించాలని అందులో యువత ముందు పీఠాన నిలబడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పట్టణ నాయకులు ఈర్ల రాజు, కసుబాల సతీష్,బెజ్జంకి రాజేష్,గడ్డం పవన్ కళ్యాణ్,రతన్ కుమార్,రాజు కుక్కల కార్తీక్,యాకయ్య,రాజేష్, బాబా,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

నర్సంపేట, డిసెంబరు 17, మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 20న హన్మకొండ లో జరిగే ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మెస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి తోకల చిరంజీవి మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి ప్రణయ్ దీపు మాదిగ అన్నారు.నర్సంపేట పట్టణ కేంద్రంలోని స్థానిక కాకతీయ కళతోరణం చౌరస్తా వద్ద ఉమ్మడి జిల్లా మాదిగ విద్యార్థుల మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దు మాదిగ అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణను రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సి వర్గీకరణపై కాలయాపన చేయడం వలన ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.హనుమకొండ పల్లా రవీందర్ రెడ్డి భవనంలో నిర్వహించే మాదిగ విద్యార్థుల మహాసభకు జిల్లా నలుమూలల నుంచి తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ సభకు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ నాయకులు మాసాని ప్రదీప్ మాదిగ ఎంఎస్ఎఫ్ వరంగల్ సీనియర్ నాయకుడు వేదికలు వేల్పుల భార్గవ్, అజయ్ మాదిగ, పాలమూర్తి మాదిగ, శివ, వంశీ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

### లగచర్ల రైతులకు బాసటగా నియోజకవర్గ వ్యాప్తంగా నిరసనలు



నర్సంపేట,డిసెంబర్ 17, మేజర్ న్యూస్ ( సూర్య): లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ,అణిచివేత విధానాలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాలు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపు మేరకు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో అంబేద్కర్ విగ్రహాలకి బిఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ పార్టీ శ్రేణులు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుతత్వం అని పేర్కొన్నారు. ఇలాంటి అమానవీయ,అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంస్ ఛైర్మెన్ రామస్వామి నాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,జిల్లా పార్టీ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ బత్తిని శ్రీనివాస్,కౌన్సిలర్ పాష, గోనె యువరాజు,మండల శ్రీనివాస్, మద్దెల సాంబయ్య, ప్రవీణ్, పుల్లూరి స్వామి, కౌన్సిలర్స్,మండల నాయకులు మండల అనుబంధ కమిటీ బాధ్యులు,యూత్ నాయకులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో వేగం పెంచాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



బచ్చన్నపేట నవంబర్ 17 (మేజర్ న్యూస్ సూర్య) : ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియలో వేగం పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బచ్చన్నపేట మండలంలోని బచ్చన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సర్వేయర్ లు చేసే ఆన్లైన్ నమోదును క్లుప్తంగా పరిశీలించి, దరఖాస్తుదారులతో నేరుగా మాట్లాడి వివరాలు సేకరించారు.గతంలో ఏదైనా గృహ పథకంలో లబ్ధి పొందారా? ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి స్వరూపం ఎలా ఉంది? ఇల్లు నిర్మించుకోడానికి స్థలం అందుబాటులో ఉందా? స్థలం లబ్ధిదారుడి పేరు మీద ఉందా? కుటుంబ సభ్యుల పేరు మీద ఉందా? వంటి వివరాలపై ఆరా తీశారు.ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా సంబంధిత అన్ని ధ్రువపత్రాలను తనిఖీ చేసి, ఇంటి స్థలం, ప్రస్తుత ఇంటి చిత్రాలను సక్రమంగా యాప్ లో నమోదు చేయాలని సూచించారు.అనంతరం మండల కేంద్రములోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంట సరుకులు, గుడ్ల నాణ్యతను పర్యవేక్షించి, సంబంధిత రిజిస్టర్ లను తనిఖీ చేసి, సిబ్బందికి సూచనలు చేశారు.కేంద్రంలో జరుగుతున్న మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల్లో పురోగతి సాధించాలని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట , ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల కోసం నిధుల కేటాయింపు

### నగర మేయర్ గుండు సుధారాణి

### కమిషనర్ తో కలిసి సమీక్షించిన మేయర్



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: బల్దియా పరిధి లోని అన్ని డివిజన్ లలో వివిధ అభివృద్ధి పనుల కోసం నిధుల కేటాయి స్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్రిస్మస్ ఏర్పాట్లతో పాటు వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై మేయర్ సమీక్షించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం 66 డివిజన్ల కు చెందిన కార్పొరేటర్లకు 30 లక్షల రూపాయల చొప్పునకేటాయించిన పనులును త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు. బల్దియా పరిధి లో గల అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా వివిధ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనుల స్థితి గతులు, వాటి పురోగతిని అడిగి తెలుసుకొని వేగవంతం గా పూర్తి చేసేలా ఆదేశించారు క్రిస్మస్ పండగ సందర్భం గా నగర వ్యాప్తంగా 66 డివిజన్ లలో బల్దియా తరపున విస్తృతం గా ఏర్పాట్లు చేయాలని నగర వ్యాప్తం గా ఉన్న 220 చర్చ్ లను విద్యుదీకరించడం తో పాటు చర్చ్ ఆవరణ లో శానిటేషన్ నిర్వహణ పక్కా గా జరిగేలా వివిధ విభాగాలు సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజి రెడ్డి, బయాలజిస్ట్ మాధవరెడ్డి హార్టికల్చర్ అధికారి రమేష్ ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఈ ఈ లు మహేందర్, సంతోష్ బాబు, శ్రీనివాస్, డి ఈ లు, జే ఏ ఓ సరిత తదితరులు పాల్గొన్నారు.

### పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న

# ఆదివాసి రైతులకు పట్టాలివ్వాలి!



### ఆదివాసి సంక్షేమ పరిషత్

### ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్

వెంకటాపురం నూగూరు 17 సూర్యా మేజర్ న్యూస్ : రామచంద్రపురం, ముత్తారం, తిప్పాపురం,సీతారాంపురం గ్రామాలలో ఆదివాసులు సాగు చేస్తున్న పోడుపోములకు పట్టాలివ్వాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం రామచంద్రపురం గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు అధ్యక్షనలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం అనేక సంక్షేమ చట్టాలను రూపుందించారు. అయినప్పటికీ ఆచరణలో ఈ చట్టాలన్నీ ఘోరంగా విఫ్లమయ్యాయి అని వాపోయారు. 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టం అమల్లో ఉన్నప్పుడు ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల అభివృద్ధి చేసే క్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆదివాసుల పోడు భూములపై ఆదివాసులకు హక్కు కల్పించమని అడిగితే ఫారెస్ట్ అధికారులతో కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దౌర్జన్యంగా దుర్మార్గంగా వ్యవహరించి పోడు భూములను నుంచి గెంటివేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో మడకం రమేష్ ,కుమ్మ సురేష్ కోర్స సారయ్య, తాటి శ్రీను, సోడి రాజు, మడకం దేవి, కుంజ జానకి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ ట్రోఫీ

# సిఎం కప్ క్రీడల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17,మేజర్ న్యూస్ (సూర్య :ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ ట్రోఫి (సిఎం కప్) క్రిడల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాంచారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు)లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కే.వీర బ్రహ్మచారి, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతి రావు, సంబంధిత అధికారులతో కలిసి సీఎం కప్ క్రీడల నిర్వహణపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19 నుండి 21 వరకు మహబూబాబాద్ జిల్లా స్థాయి ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ ట్రోఫీ, సీఎం కప్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని, అందుకోసం జిల్లాలో ఉన్న పాఠశాలలు, గ్రామస్థాయిలో యువతి, యువకులు రిజిస్టర్ చేసుకొని మండల స్థాయి నుండి క్రీడలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ప్రతిభ కనబరిచిన వారు ఈనెల 19 నుండి 21 వరకు మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారుల కోసం వసతి భోజనం, రవాణా తదితర సౌకర్యాలను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.క్రీడలు జరుగు ప్రదేశంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ,రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ అధికారులను ఆదేశించారు,అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసే సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో మహబూ బాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, జిల్లా క్రీడల అధికారి నీ జ్యోతి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి,జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిఈఓ ఉపేందర్, మహబూ బాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం గారూ.. ఇచ్చిన మాట నిలబెట్టుకోండి

### మా ఉద్యోగాలు క్రమబద్ధీకరించండి

### వారానికి చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: పాఠశాల విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు గత వారం రోజులుగా సమ్మె చేస్తున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 2023 లో రాష్ట్ర వ్యాప్త దీక్షలో బాగంగా జిల్లా సమగ్రశిక్షా ఉద్యోగులు హన్మకొండ ఏకశిల పార్కు వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని అప్పుడు టీపీసీసీ అధక్షుడి హోదాలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వందరోజుల్లో సమస్యలను పరిష్కరించి ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 13 నెలలు కావస్తున్నా సమస్యల పరిష్కారం లో అతిగతీ లేదని ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు నిలబెట్టుకోవాలని తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ముక్తకంఠంతో వేడుకుంటున్నారు. పాఠశాల విద్యాశాఖ లో భాగమైన సమగ్ర శిక్షలో హన్యకొండ జిల్లా వ్యాప్తంగా 413 మంది ఉద్యోగులు కాంట్రాక్ట్ ప్రాతిపదికన పని చేస్తున్నారు. 19325 మంది రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్నారు. వీరంతా సమ్మె చేస్తున్నారు. రాష్ట ,జిల్లా ప్రాజెక్ట్ కార్యాలయంలో మండల కార్యాలయంలో ఎం ఐ ఎస్ , సిఓ, కాంప్లెక్స్ పరిదిలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఐఆర్పిలు పాటశాల స్థాయిలో పార్ట్ టైం



ఇంస్ట్రక్టర్లు మెసెంజర్లు, కేజీబీవీ యుఆర్ఎస్ఈలో టీచింగ్ నాన్ టీచింగ్ మొత్తం 413 మంది హన్మకొండ జిల్లాలో పని చేస్తున్నారు. అలాగే వరంగల్ జిలాలో 513 మంది మొత్తం 925 మంది పనిచేస్తున్నారు. హన్మకొండ ఏకశిల పార్కు వద్ద తమ డిమాండ్ లు నెరవేర్చాలని సమ్మె లో ఉన్నారు. వీరంతా గత బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగాల క్రమబద్ధీకరణకు అనేకమార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయింది. అయితే 2023 ఆగష్టు నెలలో పాఠశాల విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడించి అందోళనలు చేపట్టారు. హైదరాబాద్ లోని ప్రజావాణిలో అనంతరం రిలే నిరాహార దీక్షలు 42 రోజుల పాటు కొనసాగించారు. ఎన్నికలు ముందు 2023 సెప్టెంబర్ 13న ప్రస్తుత ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్రెడ్డి, గండ్ర సత్యనారాయణ, నాగరాజు సమక్షంలో ఏకశిలా పార్కు వద్ద ఎస్ఎస్ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రిలే నిరహార దీక్షల సందర్బంగా అప్పటి టిపిసిసి అద్యక్షులు నేటి సీఎం రెవంత్ రెడ్డి సందర్శించి మాట్లాడి తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లో సమస్యలు పరిష్కరించి ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పాలనలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెట్టి చాకిరికి గుర్తై సరైన వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సూచించారు. కాబట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తమ ఉద్యోగాలను దిగ్యులరైజ్ చేసి లేదా కనీసం మినియం టైం స్కేల్ ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నారు. రాజ్యాంగబద్ధంగా అధికరణ 16 ప్రకారం, జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా డిగ్రీ, బీఈడీ, టెట్ ఉత్తీర్ణతతో పాటు కలెక్టరు చైర్మన్లుగా, డీఈఓ, డైట్ ప్రిన్సిపాల్, ఒక సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ మెంబర్లుగా, జిల్లా ప్రాజెక్ట్ అధికారి కన్వీనర్గా ఐదుగురు జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా అన్ని అర్హతలతో నియమించబడ్డామని ఆందోళన చేస్తున్నారు. మా ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి సమాన పనికి సమాన వేతనం అందజేయాలి టిసిఆర్సిఏ రాష్ట్ర కమిటీ బాధ్యులు మొగిలిచెర్ల శ్రీనివాస్ సీఎం రేవంత్ రెడ్డి హన్మకొండలో ఎస్ఎస్ఎ ఉద్యోగులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని సందర్శించి అప్పుడు మాకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి బిఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగితే తమ సమస్యలు పరిష్కారమవు తాయని రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారు. మా ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలి అప్పటి వరకు తక్షణమె పే స్కేలు వర్తింప చేయాలి.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగులందరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం తక్షణమే అమలు చేయాలి. ఇచ్చిన మాటకు సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉండాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.


## మూడు మండలాల్లో జోరుగా సాగుతున్న ఇసుక దందా

### మైనింగ్ ఏడిని... సస్పెండ్ చేయాలి

### చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు

### చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్న స్థానిక లీడర్లు

### సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



టేకుమట్ల డిసెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా సరిహద్దు కలికోట, పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల ఓడేడు సరిహద్దుల్లో ప్రతిరోజు జరుగుతున్నటువంటి ఇసుక దందాను నేరుగా సందర్శించడం జరిగింది అని సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకుమట్ల మొగుళ్లపల్లి చిట్యాల మండలాల్లో పలు గ్రామాల్లో విచ్చలవిడిగా ఇసుక దందా కొనసాగుతూ ఇసుక బకాసురులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా సొమ్ము చేసుకుంటున్నారని, చిట్యాల మండలం లోని కాల్వపల్లి టేకుమట్ల మండలంలోని కలికోట గ్రామం ఏం పేడు... వెంకటరావుపల్లి బోర్నపల్లి చలి వాగు పరివాహ ప్రాంతాల గ్రామాల్లో, మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు చలి వాగు పరివాహప్రాంతాల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. పరకాల శాయంపేట హనుమకొండ ప్రాంతాలకు తరలిస్తున్నారు రేగొండ మండలం లో ఉన్నటువంటి కొంత మంది పేరు మోసిన నాయకులు చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్నారని వాళ్ల ట్రాక్టర్లు కూడా ఇక్కడ నుండి ఇసుక తరలిస్తున్నారు ఏ అధికారి పట్టించుకోవడం లేదు కలికోట చలివాగు ఒడ్డుకు ఇసుకను అంత ఒక్క దగ్గర డంపు చేసి లారీలలో తరలిస్తున్నారు స్థానిక ప్రాంతాల కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ కోట్లాది రూపాయల సంపాదించుకుంటున్నారు మైనింగ్ ఏడి పర్మిషన్ రెవిన్యూ అధికారులు పర్మిషన్ పంచాయతీ కార్యదర్శి పర్మిషన్ తీసుకొని తరలిస్తున్నారు ఇంత అక్రమ దందాలకు పర్మిషన్ ఇస్తున్న మైనింగ్ ఏడిని సస్పెండ్ చేయాలని రెవిన్యూ అధికారుల పై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు ఇంత అక్రమ దందా కొనసాగుతున్న ఏ..మాత్రం చూసి చూడనట్టుగా ఉన్నారు. మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు వీళ్ళ దందా మూడు పువ్వులు ఆరు కాయలు కాస్త ఉంది గత ప్రభుత్వంలో ఇలాగే కొనసాగింది ఈ ప్రభుత్వంలో మార్పు వస్తదని ఆశపడ్డ ప్రజలకు నిరాశ మిగులుతుంది వీళ్ళ అక్రమ దందాను అరికట్టాలని సహజ వనరులు కాపాడాలని ఆయన ప్రభుత్వ ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు రామ్ చందర్ మాదిగ సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు గంధం శంకర్ మండల కార్యదర్శి ఆకునూరి జగన్ రాజు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లాలో సజావుగా

# గ్రూప్-2 పరీక్ష

### జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



జనగామ అర్బన్, డిసెంబర్ 17 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు సజావుగా జరిగాయని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన ఓఎంఆర్ జవాబు పత్రాలను పోలీసుల పర్యవేక్షణలో ప్రభుత్వ వాహనంలోకి ఎక్కించి, సీల్ వేసి కట్టుదిట్టమైన భద్రతా చర్యల నడుమ అత్యంత జాగ్రత్తగా హైదరాబాదులోని టీజీపీఎస్సీ కార్యాలయానికి తరలించారు. కార్యక్రమంలో జనగామ ఆర్డీవో గోపిరాం, ఏసీపీ పార్థసారథి, రీజనల్ కో-ఆర్డినేటర్ నర్సయ్య, టీజీపీఎస్సీ రూట్ అధికారులు, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, సంబంధిత అధికారులు, పోలీసులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్వ శక్తితోనే క్రీడలలో రాణించాలి



### ప్రతి ఒక్కరూ గొప్ప క్రీడాకారులుగా ఎదగాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 17 (మేజర్ న్యూస్): విద్యార్థినీ, విద్యార్థులు గ్రామస్థాయి క్రీడల నుండి జాతీయస్థాయి క్రీడల వరకు ఎదగాలని, స్వశక్తితోనే క్రీడలలో రాణించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం ములుగు మండలంలోని జాకారం గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, జిల్లా క్రీడల అధికారి తుల రవితో కలిసి సీఎం కప్ – 2024 జిల్లా స్థాయి క్రీడలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కలెక్టర్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలలో రాణించినప్పుడే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరికి డబ్బే ప్రధానం కాదని ఆరోగ్యం ముఖ్యమని, క్రీడా నైపుణ్యం స్వంత శక్తితో వస్తుందని అన్నారు. గ్రామస్థాయి, మండల స్థాయి క్రీడలలో రాణించి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావాలని, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా యంత్రాంగం మంచి గుర్తింపునిస్తుందని తెలిపారు. జిల్లా స్థాయి కబడ్డీ, హ్యాండ్ బాల్, అథ్లాటిక్, యోగ, కిక్ బాక్సింగ్ క్రీడల్లో పాల్గొంటున్నారని, వారికి ఎలాంటి అసౌకర్యం ఏర్పడకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. క్రీడాకారుల కోసం ఎంత ఖర్చయినా వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని, క్రీడాకారులు పదిమందికి ఆదర్శంగా ఉండాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రతిభ కనపరచి జిల్లా స్థాయికి వచ్చిన క్రీడాకారులు అదే ఉత్సాహంతో ఇక్కడ నుండి రాష్ట్ర స్థాయి కి వెళ్లలని అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మాట్లాడుతూ క్రీడాల వల్ల దేహదారుధ్యం, క్రమశిక్షణ ఏర్పడుతుందను, ఈ క్రీడాలు అందరు ఉత్సాహంగా పాల్గొన్నరని, క్రీడలో గెలుపు ఓటమిలు సహజం ఓడినా వాళ్లు కుంగి పోకుండా గెలుపుకై ముందుకు సాగాలన్నారు. సీఎం కప్ మన జిల్లా కి వచ్చేలా మిగతా క్రీడాకారులతో పోటీ పడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పైడాకుల అశోక్, ఎంపీడిఓ లు, పిటి లు, 9 మండలాల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.







## ఆర్టీసీ ఉద్యోగులకు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు

### నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ



నర్సంపేట,డిసెంబర్17, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట ఆర్టీసీ డిపో ఆవరణ లోఉద్యోగులకు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ,మరియు హైదరాబాద్ కు చెందిన సైబర్ సెక్యూరిటీ అవర్నెస్ ట్రైనర్ ఐ.రాజేంద్ర ప్రసాద్ డిపో ఉద్యోగులకు మంగళవారం సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయి. వాటి పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా ప్రజల యొక్క మొబైల్ హ్యాక్ అవుతే 67 కి డయల్ చేసి తెలుసుకోవడం, ఏపికె ఫైల్స్ తీసివేయడం, తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేసి ఓటిపి చెప్పడం అలాగే ఓఎల్ఎక్స్, లాటరీ,క్రెడిట్ కార్డు వినియోగం గురించి చెప్పి ఎవరికైనా సైబర్ ఫోన్ వస్తే మీకు తెలియకుండా వారికి ఓటిపి చెప్పిన వెంటనే గంటలోపు 1930 నెంబర్ కి డయల్ చెయ్యండి లేదా 100 కి డయల్ చేయాలని పేర్కొన్నారు.డిపో ఉద్యోగులకు సైబర్ మోసాలబారిన పడకుండా అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ట్రైన్ ఎస్సై రోహిత్,డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ,అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్, ట్రాఫిక్ సూపర్ వైజర్ డిఎస్ నారాయణ, సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి,ఆఫీస్ స్టాఫ్ తో పాటు డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యతా రంగాల రుణాల మంజూరుకు తోడ్పడాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, డిసెంబర్ 17 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకులు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్ లతో డీసీసీ, డీఎల్ఆర్సీ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని రూరల్, సెమీ – అర్బన్, అర్బన్ లలో మొత్తం వివిధ బ్యాంకుల వారీగా 63 బ్రాంచులు ఉండగా, వాటిల్లోని వివిధ రుణాల వారీగా కలెక్టర్ క్షుణ్ణంగా సమీక్షించారు. వార్షిక ప్రణాళికకు సంబంధించి ఉన్న 2024–25 సంవత్సరానికి లక్ష్యం రూ. 4569.48 కోట్లు కాగా, రెండవ త్రైమాసికానికి రూ. 2096.98 కోట్లతో 45.89 శాతం లక్ష్యాలను సాధించామని తెలిపారు. వ్యవసాయ రుణాలకు గాను 52.55 శాతం దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు 50.06 శాతం ప్రాధాన్యత రంగాలకు 43.13 శాతం మంజూరు చేశామని, ఈ సంవత్సరం లక్ష్యం రూ. 4045.87 కోట్లకు గాను 1745.13 కోట్లు ప్రాధాన్యత రంగాలకు మంజూరు చేయగా, ఆ ప్రాధాన్యత రంగాల లక్ష్యం రూ. 523.74 కోట్లు కాగా, రూ. 347.17 కోట్లతో 66.29 శాతంగా మంజూరు చేశామని ఎల్డీఎం కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మహిళా శక్తి రుణాలు, రైతు రుణాల మంజూరులో అలసత్వం వహించరాదని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై బ్యాంకు సిబ్బంది, సీఎస్పీ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటి నిర్మాణానికి, మహిళా శక్తి లబ్ధిదారుల రుణాల మంజూరును మరింతగా పెంచాలన్నారు. ఎంఎస్ఎంఈ రుణాల మంజూరు, స్వయం సహాయక సంఘాల రుణాల రికవరీ లో ప్రత్యేక దృష్టి సారించాలని, పౌల్ట్రీ, మిల్చ్ యానిమల్స్, మదర్ యూనిట్ ల ఏర్పాటుపై లబ్ధిదారుల్లో ఎక్కువ ఆవశ్యకత ఉందని, వాటి రుణాల మంజూరుకు, అదే విధంగా కొత్తగా ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయాల్లో, బ్యాంకు పరిసరాలు, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో ఇందిరా క్యాంటీన్ ల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. సమన్వయ సమావేశంలో డీఆర్డీఏ వసంత, ఆర్బీఐ ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ఎల్డీఎం శ్రీధర్, డీఏఓ రామారావు నాయక్, వివిధ విభాగాల అధికారులు, వివిధ బ్యాంకుల కంట్రోలర్స్, మేనేజర్ లు, తదితరులు పాల్గొన్నారు.



# విఆర్‌కె పురం గ్రామపంచాయతీ నూతన భవన స్థల సేకరణ



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 17 సూర్యా మేజర్ న్యూస్ : వెంకటాపురం మండలంలోవి ఆర్ కె పురం గ్రామపంచాయతీ నూతన భవన స్థల సేకరణ కొరకు గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ గ్రామ సభలో అఖిలపక్ష నాయకులందరూ గ్రామపంచాయతీ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై గ్రామపంచాయతీ భవన స్థలం కొరకు చర్చించారు ఇదే గ్రామానికి చెందినటువంటి దాతలు పెద్దలు నిమ్మల కొండలరావు నాన్న జ్ఞాపకార్థంగా తనకు ఉన్నటువంటి పట్టాదార్ పాస్ పుస్తకం లోని ఐదు సెంట్ల భూమిని వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ భవనం నిర్మించుట కొరకు రాసిస్తున్నట్టు ప్రకటించారు గ్రామపంచాయతీ ప్రజలందరూ నిమ్మల కొండలరావు కి కృతజ్ఞతలు తెలియజేస్తూ సాల్వతో సన్మానించడం జరిగింది అనంతరం గ్రామపంచాయతీ భవనానికి భూమి ఎక్కడ ఇస్తున్నారో అక్కడికి ఉన్నత





అధికారులను తీసుకువెళ్లి వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ ప్రజల సమక్షంలో రెండు గుంటల భూమిని ప్రభుత్వ అధికారులకు అప్పగిస్తున్నట్లు ప్రకటించి భూమిని ఎక్కడ ఇస్తున్నారో అందరి సమక్షంలో చూపించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తాసిల్దార్ మహేందర్ వ్యవసాయ అధికారి నవీన్ గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి డర్ర దామోదర్ మాజీ సర్పంచ్ పూనెం శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జల్లిగంపల కళాధర్, నాయుడు,డర్ర రవి, మాజీ ఉప సర్పంచ్ శివరాణి, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, రాము, మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపిన సమగ్ర శిక్షా ఉద్యోగస్తులు

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 17 (మేజర్ న్యూస్):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో విద్యాశాఖకు అనుబంధంగా ఉన్న సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో ఎనిమిదవ రోజు నిరవధిక సమ్మె కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ ఆడుతూ నిరసన తెలుపడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు సర్వోతోముఖాభివృద్ధి చెందడానికి క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగస్తులను తక్షణమే పే స్కేల్ ఇచ్చి రెగ్యులర్ చేయాలని ఈ సందర్భంగా ఉద్యోగులు తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్య బోధనలు చేస్తున్న ఉద్యోగస్తులు రోడ్డుపైకి వచ్చి నిలవధిక సమ్మె కార్యక్రమాలు చేస్తుంటే భావి భారత పౌరులు ఏ విధంగా తయారవుతారని జిల్లా అధ్యక్షులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున తక్షణమే ఫే స్కేల్ ఇచ్చి రెగ్యులర్ చేయాలని తెలియజేస్తూ రేపటిలోగా అసెంబ్లీలో తీర్మానం చేసి జీవో ఇవ్వాలని లేని ఎడల మా యొక్క నిరవధిక సమ్మె కార్యక్రమాలు రోజురోజుకు ఉధృతం చేస్తామని తెలుపుతూ వారం రోజులు అయినప్పటికీ కూడా ప్రభుత్వం స్పందించకపోవడం సమంజసం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేష్ సమన్వయకర్తలు స్వాతి, అనిత, ప్రవీణ్, విష్ణు, తిరుమల, స్వప్నలత, ప్రవీణ్, చిరంజీవి, విజయ్, దేవేందర్, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుండి లగచర్ల రైతులను కాపాడండి

## అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ శ్రేణుల విజ్ఞప్తి

జఫర్ గడ్, డిసెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుండి కాపాడాలని కోరుతూ బిఆర్ఎస్ శ్రేణులు మంగళవారం మండల కేంద్రంలోని డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇస్తూ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ ఇంచార్జ్ పసునూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల హక్కులు కాపాడుతానని రాజ్యాంగంపై ప్రమాణం చేసే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లోని లగచర్ల గ్రామంలో ఓ సారీ ఫార్మా కంపెనీ అని మరోసారి ఇండస్ట్రి కారిడారని మాయ మాటలు చెప్పి రైతులు రెండు పంటలు పండించుకునే భూమిని అక్రమంగా లాక్కొని ఆదాని ఆదాని అల్లునికి అప్పచెప్పాలని చూస్తున్నారని, ఎదురు తిరిగిన




రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఆక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేశారని ఆరోపించారు. వెంటనే లగచర్ల రైతులపై కేసులు ఎత్తివేసి వారికి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి సబుద్ధిని ప్రసాదించాలని అంబేద్కర్ కు విజ్ఞాపన అందజేసినట్లు వార్త తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ రైతు బధు సమితి మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, మాజీ ఎంపీటీసీ యారా సోమిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంతల రాజ్ కుమార్, మాజీ కోఆప్షన్ నెంబర్ నజీర్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీధర్, కొత్వాల్ కుమార్, సోషల్ మీడియా ఇన్చార్జ్ కాట కృష్ణ, యూత్ నాయకులు నాయిని నరేష్, యూత్ అధ్యక్షులు కరుణాకర్ఆ టిర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి



వేలేరు డిసెంబర్ 17 సూర్య న్యూస్ : లగచర్ల రైతులను వెంటనే విడుదల చేసి, వారిపై పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ మండల ఇంచార్జి ఇట్టబోయిన భూపతిరాజు ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగున రాజ్యాంగాన్ని, హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. లగచర్ల రైతులపై థర్డ్ డీగ్రీ ప్రయోగించి,వారి చేతులకు బేడీలు వేసి తీసుకెళ్లడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చాడ సరిత,మాజీ వైస్ఎంపీపీ సంపత్, మండల కోఆర్డినేటర్ గొవింద సురేష్, మాజీ సర్పంచ్ మాధవరెడ్డి,నాయకులు జానీ, వీరయ్య, తిరుపతి, మహేందర్, సంపత్, శ్యామ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా డా. మామిడాల సోమనారాయణ ప్రమాణ స్వీకారం




జఫర్ గడ్, డిసెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రానికి చెందిన డాక్టర్ మామిడాల సోమనారాయణ మంగళవారం సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధికై నేతా కార్మికుల హక్కులకై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ కు, వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బాలరాజు, అసోసియేట్ అధ్యక్షులు దుస్స శివశంకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్‌హెచ్‌ఆర్‌సి పాటుపడాలి

### మాతృ శ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్



టేకుమట్ల డిసెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అణగారిన వర్గాల, పీడిత వర్గాల అభ్యున్నతి వారి సమస్యలు పరిష్కరించుటలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ అధ్వర్యంలో ముందుండి నడవాలని కొత్తగా ఎన్నికైన మండల కమిటీ సమావేశంలో తన యొక్క ఆశాభావం తెలియజేశారు. కొత్తగా ఎన్నికైన మండల కమిటీకి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య, ఎన్ హెచ్ ఆర్ సి ఈసీ మెంబర్ కోటగిరి సతీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజయ్య, జిల్లా కమిటీ, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మోకాళ్ళపై కూర్చొని నిరసన

భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య :ఉద్యోగాలను క్రమబద్ధీక రించాలని విద్యాశాఖ సమగ్ర శిక్షా విభాగం కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె మంగళవారంకి 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు మోకాళ్ళ పై కూర్చొని నిరసన దీక్ష కొనసాగించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎం.డీ చాంద్ పాషా, తోకల వేణు, మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా సేవలందిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 2023లో వరంగల్లో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళనకు అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సంఘీభావం ప్రకటించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని మాటిచ్చారని తెలిపారు. ఏడాది పూర్తయినా సీఎం పట్టించుకోకవడం దారుణమన్నారు. తమ న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘము జిల్లా భాద్యులు మహేందర్, సుదర్శన్, చంద్రకళ, తిరుపతి,రాజు, నరేష్, కనకలక్ష్మి, శ్రీనివాస్, ఎస్ వో శైలజ, సభ్యులు పాల్గొన్నారు.

## కెనాల్ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్17,మేజర్ న్యూస్ (సూర్య): ఎమ్మెల్యే కడియం శ్రీహరి అదేశానుసారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విశ్వనాధపురం నుండి తానేదర్ పల్లి ద్వారా సాగు నీరు అందించే ఎల్ 1 ఆలాగే ఇప్పగూడెం మెయిన్ కెనాల్ నుండి సముద్రాల సాగు నీరు వెళ్లే ఎల్2 కెనాల్ పనులను మంగళవారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కత్తుల కట్టయ్య, మార్కెట్ డైరెక్టర్లు మాచర్ల కుమారస్వామి, బాస్కుల కిరణ్, బిసి సెల్ మండల అధ్యక్షుడు మందపురం అనిల్, కొండల్ రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అదుపులో రెండవ ఏఎన్ఎంలు



చిట్యాల, డిసెంబర్ 17 మేజర్ న్యూస్: చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా మండలంలోని రెండవ ఏఎన్ఎంలను పోలీసులు మంగళవారం తెల్లవారు జామున ముందస్తుగా అదుపులో తీసుకున్నారు. తమ న్యాయమైన రెండవ ఏఎన్ఎం ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లే క్రమంలో మంగళవారం తెల్లవారు జామున అందుబాటులో ఉన్న ఏఎన్ఎం లు సుమలత, పద్మ, స్వరూపలను అదుపులో తీసుకున్నారు. సొంత పూచికత్తు పై వారిని సాయంత్రం వదిలి పెట్టారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

### 6 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసిన తహసిల్దార్ నాగరాజు



నర్సింహులపేట డిసెంబర్ 17 సూర్యా మేజర్ న్యూస్: అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు,6 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసిన తహసిల్దార్ నాగరాజు. మండలంలోని జయపురం ఆకేరు వాగులో ఉదయం జరిపిన దాడులలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న6 ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్కు తరలించి సీజ్ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఇసుకతలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఅఖిల్,పోలీస్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టు మల్లన్న ఆలయ వేలం పాట

### ఆదాయం.రూ.1,18,500



వేలేరు డిసెంబర్ 17 సూర్య న్యూస్ : గట్టు మల్లన్న ఆలయానికి వేలం పాట ద్వారా రూ. రూ. 1,18 వేల 500 రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.కొబ్బరి కాయలు, అమ్మవారి ఒడిబియ్యం, కొబ్బరి ముక్కల సేకరణ, దుకాణా సముదాయాలకు బహిరంగ వేలం నిర్వహించారు.ఇందులో కొబ్బరి కాయలు అమ్మేందుకు రూ.67వేల రూపాయలు , లడ్డూ, పులిహోరా అమ్మేందుకు రూ. 42 వేల 500 రూపాయలకు దక్కించుకున్నారు. కొబ్బరి ముక్కల సేకరణకి రూ.9వేలు, తల నిలలకు పాట రాకపోవడంతో అధికారులు వాయిదా వేశారు.ఈ వేలం పాట 17డిసెంబర్ 2024 నుంచి 17 డిసెంబర్ 2025 కాలానికి నిర్వహించామని ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ పరిశీలికులు అనిల్ కుమార్ అర్చకులు,సిబ్బంది,వేలం పాట దారులు పాల్గొన్నారు...

## నారా లోకేష్ ను కలిసిన కందుకూరి నరేష్




ఆత్మకూరు ,డిసెంబర్ 17,( సూర్య న్యూస్): ఉండవల్లి లోని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ స్వగృహం లో టీడీపీ పరకాల నియోజకవర్గం బాద్యులు కందుకూరి నరేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. కాసేపు లోకేష్ తో మాట్లాడారు. త్వరలో తెలంగాణ టీడీపీ అధ్యక్షుడి నియామకం పార్లమెంట్ నియోజకవర్గం అన్ని కమిటీ లు సభ్యత్వం నమోదు తర్వాత ఏర్పాటు చేస్తామని రానున్న రోజులలో యువత కి ప్రాధాన్యత ఇస్తామని తెలంగాణలో తిరిగి టిడిపి అధికారం చేపట్టబోతుందని తెలిపారని పేర్కొన్నారు.

# అంబేద్కర్ కు బీఆర్ఎస్ నాయకుల వినతి



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్17,మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరచకాలను అణచి వేతల నుంచి సీఎం రేవంత్ రెడ్డి అరాచకాల నుంచి లగచర్ల రైతన్నలను కాపాడాలని కోరుతూ జంగమజిల్లా స్టేషన్ ఘనపూర్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి,మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమానచేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగున రాజ్యాంగాన్ని కాల రాస్తోందని ఆరోపించారు. పేద గిరిజన రైతులు తరరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తుందన్నారు.ఓసారి ఫార్మ విలేజీ అని మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని పేదల భూములను లాక్కుని అదానికి అదేవిధంగా తన అల్లునికి అప్పజెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. కొడంగల్ నియోజవర్గం తన జాగీరుగా భావిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తన సోదరులతో బడుగు బలహీన దళిత గిరిజనులపైన అరాచకాలు చేస్తున్నారని విమర్శించారు. లగచర్ల రైతన్నలపై కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు త్వరలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. రైతన్నలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో లగచర్ల రైతులకు సంఘీ భావం తెలుపుతూ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకుడు ఇనుగాల నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,గ్రామశాఖ అధ్యక్షుడు మునిగెల రాజు,జిల్లా నాయకులు కుంభం కుమారస్వామి, గుర్రం శంకర్,గోవింద్ అశోక్,కనకం గణేష్,మాతంగి దేవయ్య, ఒగ్గు రాజు,బంగ్లా శ్రీనివాస్ యూత్ నాయకులు మారపల్లి ప్రసాద్,గుండె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి,డిసెంబర్ 17(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని శివరామపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కడియం వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటయ్య కుటుంబానికి అండగా ఉంటానని మీకు ఎలాంటి కష్టం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు ఆయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శ

## డా.పగడాల కాళీ ప్రసాదరావు

ఆత్మకూరు, డిసెంబర్ 17, (సూర్య న్యూస్): ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన కందకట్ల రమేష్ తండ్రి దామోదర్ అనారోగ్యంతో మృతి చెందగా బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల కాళీ ప్రసాదరావు మృతుని నివాసానికి వెళ్లి దామోదర్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండదండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాళీ ప్రసాద్ వెంట మండల అధ్యక్షులు బలవంతుల రాజు,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి,ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి,ఇల్లాసరపు రత్నాకర్,అల్లి మహేందర్,గోవిందు రవి, తదితరులు పాల్గొన్నారు.

## యువత గంజాయి బారిన పడొద్దు: ఎస్ఐ అభినవ్



కాటారం, డిసెంబర్ 17, మేజర్ సూర్య న్యూస్: గంజాయి బారిన పడి యువత జీవితం నాశనం చేసుకోవద్దని కాటారం ఎస్ఐ అభినవ్ సూచించారు. .జూ మంగళవారం కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసుల్లో సంబంధం ఉన్న యువకులతో పాటు మరి కొంతమంది యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అభినవ్ మాట్లాడుతూ గంజాయి అమ్మిన, సేవించిన వారిపై రౌడీషీట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి గురించి ఎటువంటి సమాచారం అందిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు కు బానిసై తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దు అని, గంజాయి విక్రయించిన, సేవించిన చట్టరీత్య కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. నిరంతరం గంజాయి పై ప్రత్యేక నిఘ ఉంచామని పేర్కొన్నారు.

# గిరిజన రైతుల పైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలి

## టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లేతకుల సంజీవరెడ్డి

ఆత్మకూరు డిసెంబర్ 17,(సూర్య న్యూస్):ప్రభుత్వం అక్రమంగా లగాచర్ల అమాయక గిరిజన రైతుల పైన పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లేతకులా సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు గూడెపాడు గ్రామంలో పార్టీఅధ్యక్షులుసంజీవరెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తూ రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు.

ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ఫార్మా కంపెనీకి తమ భూములు ఇవ్వమని అన్నందుకు ప్రభుత్వం రైతులపై కక్ష గట్టి అక్రమంగా నిర్బంధించి రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసల కు గురి చేశారని ఆరోపించారు. నిరుపేద గిరిజనుల పైన అధికారం మదంతో అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించారని ఆయన మండిపడ్డారు. రైతుల పైన పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ నిర్బంధ పాలన కొనసాగిస్తుందని పేద అమాయకుల పైన పోలీసుల చేత నిర్బంధ కాండ కొనసాగిస్తుందని సంజీవరెడ్డి విమర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి మాజీ సర్పంచులు రంపిస మనోహర్ మచ్చుక యాదగిరి, సాహోరే కమల రాజేశ్వరరావు మాదాసి



అన్నపూర్ణ రాజు మైనార్టీ నాయకులు ఎండి అంకుష్ గ్రామ పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్ యూత్ నాయకులు సిరంశెట్టి సుమన్, యూత్ నాయకులు అర్షా మధుకర్, రేవూరి ప్రవీణ్ రెడ్డి పెరుమాళ్ళ బిక్షపతి రేవూరి సంపత్ రెడ్డి వేల్పుల గణేష్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన షటిల్ టోర్నమెంట్



## విజేతలకు బహుమతులు అందజేసిన సిఐ నాగార్జున రావు

కాటారం, డిసెంబర్ 17, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని సువిద్య హైస్కూల్లో జరిగిన మండల స్థాయి షటిల్ టోర్నీ హోరాహోరీగా ముగిసింది. సోమవారం సాయంత్రం సువిద్య స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి కాటారం సిఐ నాగార్జున రావు, ఎస్సై అభినవ్, జిల్లా అథ్లెటిక్స్ కార్యదర్శి పూతల సమ్మయ్య, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, సువిద్య స్కూల్ చైర్మన్ కొట్టే శ్రీశైలం, నిర్వాహకులు ఆత్మకూరి కుమార్ పాల్గొన్నారు. సుమారు 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ నాగార్జున రావు మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యానికి, దృఢత్వానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఉద్యోగ అవకాశాలలో క్రీడల రిజర్వేషన్ పొందవచ్చు అని సూచించారు. క్రీడల హబ్ కేంద్రంగా కాటారం తయారవుతున్న నేపథ్యంలో పోలీసు శాఖ ద్వారా సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, సువిద్యా స్కూల్ తరహాలో ఇతర విద్యాసంస్థలు టోర్నమెంట్లు నిర్వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడలను నిర్వహించినందుకు సువిద్య స్కూల్ చైర్మన్ కొట్టే శ్రీశైలం ను అతిథులు అభినందించి, ఘనంగా సన్మానించారు. మారూమూల ప్రాంతంలోని క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. సువిద్య స్కూల్ చైర్మన్ కొట్టే శ్రీశైలం మాట్లాడుతూ క్రీడాకారుల్లో నైపుణ్యతను వెలికితీయడానికి టోర్నమెంట్ నిర్వహించామని అన్నారు. టోర్నీ ప్రారంభంలో శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు రాగా కాటారంలో ఇండోర్ స్టేడియం స్థల సేకరణ విషయమని విన్నవించామని, మంత్రి శ్రీధర్ బాబు ద్వారా జిల్లా కలెక్టర్ కు నివేదించినట్లు వివరించారు.

మొదటి బహుమతి ఊదరి ఉదయ్, మంత్రి ప్రవీణ్ జట్టు కాగా ద్వితీయ బహుమతి కడారి శేఖర్, లింగమూర్తి జట్టు, తృతీయ బహుమతి జోడు శ్రీనివాస్, దుంపల నవీన్ లకు బహుమతులు అందజేశారు. ఇదిలా ఉండగా బెస్ట్ ప్లేయర్ అవార్డు మెరుగు వరుణ్ కు నగదు బహుమతిని కామెడీ శ్రీనివాసరెడ్డి ప్రకటించి, అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్య సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, కామిడీ వెంకట్ రెడ్డి, సమ్మిరెడ్డి, పూతల సమ్మయ్య, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న స్వామి ఆలయానికి కెమెరాలు అందించిన ఎస్ఆర్ఆర్ చైర్మన్

### మాట నిలుపుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్



రాయపర్తి,డిసెంబర్ 17(మేజర్ న్యూస్ సూర్య):కోరిన కోర్కెలు తీర్చు కొంగు బంగారంగా ప్రసిద్ధి గాంచిన మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సీసీ కెమెరాల ఏర్పాటు జరిగింది. కొద్ది రోజుల కిందట గ్రామస్థుల కోరిక మేరకు ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్ విషయాన్ని ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి స్వామి దృష్టికి తీసుకెళ్లిన క్రమంలో ఆయన వెంటనే స్పందించారు. రెండు రోజుల్లో కెమెరాలు ఏర్పాటు చేపిస్తామన్న హామీ మేరకు వెంటనే ఏర్పాటు చేపించారు. ఈ సందర్భంగా సురేందర్ రాథోడ్ నాయక్ మాట్లాడుతూ గత కొద్ది రోజుల కిందట ఆలయ సమీపంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగాయని, ఆలయానికి భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేతను కోరిన వెంటనే స్పందించరన్నారు. ఆలయ భద్రతకోసం ఇప్పటి వరకు పాలకులు సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యకపోవడం విచారకరం అన్నారు. ఆలయం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. అడిగిన వెంటనే ఏర్పాటు చేయించిన శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసుఫ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ గూబ యకమ్మ, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్ఆర్‌సి మూడు మండలాల సమావేశం

**రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య**

**జిల్లా ఉపాధ్యక్షులుగా పెరుమాండ్ల రవీందర్ గౌడ్**

**టేకుమట్ల, మొగుళ్ళపల్లి, చిట్యాల మండలాల అధ్యక్షులుగా శాస్త్రాల కిరణ్, మేరుగు సురేష్ గౌడ్, వలబోజు నరేష్ నియామకం**

టేకుమట్ల డిసెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర ఈసీ సభ్యులు కోటగిరి సతీష్ గౌడ్. సమక్షంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దుంద్ర కుమార్ యాదవ్ అధ్యక్షతన టేకుమట్ల,మొగుళ్ళపల్లి, చిట్యాల మండలాల నూతన



కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమకున్న బాధ్యతలను, హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రశ్నించడం అనేది సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు. భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్,ప్రోటోకాల్ సిస్టంతో పేద ప్రజల సమస్యల



పరిష్కారమే ధ్యేయంగా తమ సంస్థ కృషి చేస్తుందని ఆయన అన్నారు.నవ సమాజ నిర్మాణంలో మా సంస్థ చేస్తున్న కార్యాచరణలో విద్యావంతులు,మేధావులు,అన్ని రంగాల ప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య మాట్లాడుతూ నీతి నిజాయితీతో కూడిన సమాజ అభివృద్ధి కోసం తమ సంస్థ కృషి చేస్తుందని ఆయన అన్నారు.రాష్ట్ర ఈసీ సభ్యులు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ.అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం తమ సంస్థ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలు మండల కమిటీలను ప్రకటించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా పెరుమాండ్ల



రవీందర్ గౌడ్టేకు మట్ల మండల కమిటీ అధ్యక్షులుగాశాస్త్రాల కిరణ్ప్రధాన కార్యదర్శిగా నాంపెల్లి వీరేశం మొగుళ్ళపల్లి మండల కమిటీ అధ్యక్షులుగా:మేరుగు సురేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా: బొల్లపల్లి రాజకుమార్ చిట్యాల మండల కమిటీ అధ్యక్షులుగా వలబోజు నరేష్ ప్రధాన కార్యదర్శి:మొలగూరి రాకేష్ తదితరులకు నియామక పత్రాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శీలపాక నరేష్, జిల్లా కమిటీ సభ్యులు బీనవేని సాంబయ్య,సామాజిక ఉద్యమకారులు దొంతుల శ్రీనివాస్, కొయ్యల చిరంజీవి,వంగ నరేష్ తదితరులు పాల్గొని నూతనంగా బాధ్యతలు తీసుకున్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాండ్ల రవీందర్ గౌడ్,టేకుమట్ల మండల అధ్యక్షులు శాస్త్రాల కిరణ్, మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు మెరుగు సురేష్ గౌడ్,చిట్యాల మండల అధ్యక్షులు వనభోజు నరేష్.మరియు మండలాల ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మాకిచ్చిన ఈ అవకాశాన్ని నీతి, నిజాయితీతో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరియు సంస్థ బలోపేతం కోసం జిల్లా,రాష్ట్ర కమిటీల ఆదేశాల మేరకు కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.మాపై నమ్మకంతో ఈ పదవులు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత



కేసముద్రం,డిసెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): లగచర్ల గిరిజన రైతులపై ప్రభుత్వం పెట్టిన కేసులను బేషరతుగా ఉపసంహరిం చుకోవాలని,రైతు లందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని,రైతులందరికీ రైతుబంధు వేయాలని, సంక్షేమ పథకాలను అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ కేసముద్రం మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,మండల అధికార ప్రతినిధి మోడం రవీందర్ గౌడ్,టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్, ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న,మాజీ సర్పంచులు కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి,గణపారపు సరిత రమేష్, జరుపుల రాజు, గంధసిరి సోమన్న, పనికర కొమరమల్లు, బిర్రు వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్కే జానీ , బానోత్ వెంకన్న, అనుబంధ సంఘాల అధ్యక్షులు తరాల సంపత్ ,అన్నపాక వెంకన్న , బుర్ర కుమార్, తారా సింగ్ ,యూత్ నాయకులు పాయిరాల శరత్ , తౌనుపునూరి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్..



కేసముద్రం,డిసెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ పరిధిలోని లచ్చిరాం నాయక్ తండాకు చెందిన బానోతు రవి, మండలం లోని అన్నారం గ్రామానికి చెందిన కదిరె యశోద ఇటీవల మృతిచెందగా ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మంగళవారం మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆయా కార్యక్రమాలలో బీఆర్ఎస్ పార్టీ కేసముద్రం టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, జిల్లా నాయకులు ఊకంటి యాకూబ్ రెడ్డి, రూప్ సింగ్, కదిర ప్రకాష్, నల్లమాస వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,కుమార్, కున్సోత్ రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బేషరతుగా రైతులకు రుణమాఫీ చేయాలి



**బేషరతుగా రైతులకు రుణమాఫీ చేయాలి**

**రుణ మాఫీ కోసం రైతు దీక్షకు సిపిఐ సంఘీభావం**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**

కురవి డిసెంబర్ 17,మేజర్ న్యూస్ (సూర్య): బేషరతుగా ప్రతి రైతు కు 2 లక్షల రుణాన్ని మాఫీ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కురవి మండల కేంద్రం లో గత మూడు రోజులుగా తట్టుపల్లి గ్రామానికి చెందిన రైతు బేతమల్లు సహదేవ్ తను తీసుకున్న బ్యాంకు అప్పు 80000 రూపాయలు మాఫీ కాకపోవడంతో న్యాయ పోరాటం చేస్తూ దీక్ష పూనిన రైతు సహదేవ్ కు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ కానీ రైతుల యొక్క సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి, ఏ కారణం చేత రుణమాఫీ కాలేదు స్పష్టంగా తెలియచెప్పే యంత్రాంగం లేకపోవడం తో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆయన అన్నారు.గత ప్రభుత్వం లాగానే కొంతమంది రైతులకు రుణమాఫీ చేయకుండాఎగనామం పెట్టాలనే దురుద్దేశం స్పష్టంగా కనబడుతుందని విమర్శించారు.కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న బుర్ర సమ్మయ్య తురక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి




**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులునల్లు సుధాకర్ రెడ్డి.**

కురవి డిసెంబర్ 17,మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ స్థలాలలో పేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన గా వెళ్లి తహసిల్దార్ ఉప్పల సునీల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా తెల్ల రేషన్ కార్డులు జారీ చేయకుండా కాలయాపన చేయడం వల్ల పేదలు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారని ఇంటి స్థలాలు సెంటు భూమి కూడా ఇవ్వకుండా ఉండడం వలన లక్షలాదిమంది పేద ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా ఎర్రజెండా నీడలో గుడిసెలు వేసుకున్నారని వారందరికి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలివ్వాలని, ప్రజా పాలన దరఖాస్తు తో సంబంధం లేకుండా పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, కాలయాపన చేయకుండా ఎన్నికల హామీలను అమలు పర్చాలని, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, తురక రమేష్ దూది కట్ల సారయ్య సత్యనారాయణ యాకయ్య రుక్మిణి,సరస్వతి,నాగమణి రాధా, విజయ,రమణమ్మ వాణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే



కురవి డిసెంబర్ 17,మేజర్ న్యూస్ (సూర్య):సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా సిపిఎం పార్టీ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో కందికొండ గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ నాయకులు నల్లపు సుధాకర్ మాట్లాడుతూ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించి సమస్య లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని. కోరారు .కార్యక్రమంలో రాములు ,ఉప్పలయ్య ఎల్లయ్య ఒంగూరు వీరయ్య తోట సుశీల స్వామి నాయక్ గోపయ్య అబ్బయ్య యాదగిరి గోపయ్య రమేష్ పాల్గొన్నారు.

# తాటికొండ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు






## లయన్స్ క్లబ్ చిదిరాల నవీన్ కుమార్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ కె రాజేందర్ రెడ్డి.

తొర్రూర్ డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) లయన్స్ క్లబ్ మాజీ కోశాధికారి తాటికొండ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు లైన్స్ క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ అధ్యక్షతన ముఖ్య అతిథి డాక్టర్ లయన్ కె రాజేందర్ రెడ్డిపాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల మధ్య లయన్ మిత్రుల పుట్టినరోజులు పెళ్లి రోజులు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకం అని, ఈ రోజు విజయ్ దివాస్ సందర్భంగా అమరులైన జవాన్లను గుర్తు చేసుకుంటూ పదవి విరమణ పొందిన సైనికులు దేశం కోసం సరిహద్దులలో మనకు కాపులా ఉండి మన దేశాన్ని రక్షించడం కోసం వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారిని సన్మానించడం ఎంతో అదృష్టమని అన్నారు. విద్యార్థుల మధ్య జన్మదిన జరుపుకోవడం ఎంతో సంతోషమని శ్రీనివాస్ అన్నారు వారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఫౌండేషన్ విద్యార్థులకు ఒక క్వింటా బియ్యాన్ని వితరణ చేశారు విద్యార్థులు బాగా కష్టపడి బాగా చదువుకొని ఫౌండేషన్కు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరుకున్నారు అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి లయన్ తమ పుట్టినరోజు సందర్భంగా కాని పెళ్లిరోజు సందర్భంగా కానీ ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తూ సమాజంలోని ప్రజల మన్ననలను పొందుతున్నదని, ఎక్కడైతే అవసరార్థులు ఉంటారో వారికి సేవ చేయడమే తమ లయన్స్ క్లబ్ లక్ష్యమని అన్నారు ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్ మాట్లాడుతూ మీరు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని దేశ శ్రేయస్సు కోసం పాటుపడాలని కోరారు అదేవిధంగా ఈరోజు విజయ్ దివాస్ సందర్భంగా అమరులైన జవాన్లను గుర్తు చేసుకుంటూ, పదవి విరమణ చేసిన సిఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్, ఆర్మీలో పనిచేసిన యాద రాజేష్ , కొండాపురం సైదులు, మరియు ధరావత్ భాస్కర్ గార్ల దేశం కోసం దేశ సరిహద్దుల్లో వారు చేసిన త్యాగాలను కొనియాడుతూ వారికి సన్మానం చేయనైనది ఈ కార్యక్రమంలో గెట్ లయన్ టి వెంకట్ రెడ్డి, ఏ డి సి ఎస్ లయన్ కిరణ్ కుమార్, జెడ్ సి లయన్ శ్రీదేవి లయన్ బోనగిరి శంకర్ లయన్ దారం కుమారస్వామి లయన్ ముడుపు రవీందర్ రెడ్డి లయన్ నగేష్ లయన్ వేణుమాధవ్ లయన్ తాటికొండ శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు

# వేడుకల జరిగిన పదోన్నతి సంబరాలు







## ఎస్పీ గా పదోన్నతి పొందిన అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ఘనంగా సన్మానం ఆహ్వానం పలికిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జిల్లా పోలీస్ అధికారులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్17, మేజర్ న్యూస్( సూర్య ) మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ గా జోగుల చెన్నయ్య జనవరి 2,2022 లొ విధులలొ చేరి రెండు సంవత్సరాలు జిల్లా లొ సేవలు అందించారని, ఇప్పుడు ఎస్పీ గా పాదోన్నతి పొందినందుకు ఎంతో ఆనందంగా ఉంది అని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయనను జిల్లా పోలీస్ కార్యాలయం గేట్ వద్ద నుండి ఎస్పీ ఛాంబర్ వరకు బ్యాండ్ మేళలతో ఊరేగింపు గా ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ని మరియు జిల్లా కలెక్టర్ %ు% మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ని మర్యాదపూర్వకముగా కలిశారు.ఈ నెల 31 వ తేదీన రిటైర్మెంట్ ఉండగా ఎస్పీ గా పాదోన్నది పొందినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఎస్పీ జోగుల చెన్నయ్య ఆనందం వ్యక్తం చేసారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ కి మరియు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా పోలీస్ అధికారులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులు ఖండించండి సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు




కేసముద్రం,డిసెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): సిఐటియు పిలుపులో భాగంగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కేసముద్రం,ఇనుగుర్తి మండలాలకు చెందిన గ్రామపంచా యతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ మంగళవారం చలో హైదరాబాద్ కు వెళుతున్న సందర్భంగా పోలీసులు అరెస్టు చేయడం బాధాకరమని సిఐటియు మండల కార్యదర్శి జయరాజ్ అన్నారు.గ్రామ అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్మికులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, ప్రభుత్వాలు,పాలకులు గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోక పోవడం శోచనీయం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారంగా గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పది లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాటోత్ మంగీలాల్ ,కొమురయ్య, బోళ్ళ రాములు,ఉమా, ప్రసాద్,దర్గయ్య, యాకమ్మ,సోమక్క, పార్వతమ్మ,భిక్షం, చందు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీ నగర్ లో ఇంటింటి సర్వే



కేసముద్రం,డిసెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ పరిధిలోని లక్ష్మీ నగర్ లో మంగళవారం సిపిఎం పార్టీ టౌన్ శాఖ కార్యదర్శి జల్లే జయరాజు ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వేను ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న మాట్లాడుతూ లక్ష్మీ నగర్ ఏడో వార్డులో సిసి రోడ్లు నిర్మించాలని, సైడ్ కాలువ మధ్యలో ధ్వంసం కావడం వల్ల మురుగునీరు నిలిచి పందులు స్వైర విహారం చేస్తున్నాయని, దీనివల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, తక్షణమే గ్రామపంచాయతీ అధికారులు స్పందించి మురికి కాలువ నిర్మించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో బాగంగా అర్హులైన మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వాలని, ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు,మండల కమిటీ సభ్యులు వేల్పుగొండ సావిత్ర, సోమారపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్ఎస్ గ్రౌండ్లో ప్రధమ చికిత్స కేంద్రం ఏర్పాటు సీఎం కప్ లో భాగంగా ఏర్పాటు చేశామన్న డిఎంహెచ్వో అప్పయ్య




హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు గ్రామ, మండల స్థాయి పోటీలను ముగించుకొని జిల్లా స్థాయిలో తలపడుతున్నాయి. మంగళవారం హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పోటీల సందర్భంగా ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేసినట్లు హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య తెలిపారు. క్రీడాకారులకు గ్రౌండ్లో ఏర్పాటుచేసిన వసతులను పరిశీలించారు. ఏర్పాటు చేసిన చికిత్స కేంద్రంలో ఆర్తో డాక్టర్ శ్రీపాల్, లస్కర్ సింగారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హైదర్, డిఇఎంఓ అశోక్ రెడ్డి, యూపీహెచ్సీ లష్కర్ సింగారం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైడ్ డ్రైనేజీ లు నిర్మించాలి,

## స్థానిక సమస్యలు పరిష్కరించాలి

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి



శాయంపేట, డిసెంబర్ 17,(సూర్య న్యూస్ ) : మండల కేంద్రం నుండి ఆత్మకూరుకు వెళ్లే ప్రధాన రహదారి వెంట సైడ్ డ్రైనేజీ కాలువ లేకపోవడంతో మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి డ్రైనేజీ కాలువ నిర్మించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శాయంపేట స్థానిక సమస్యల పై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. రోడ్డు నిర్మించి, సంవత్సరం గడిచినా పాలకులు, అధికారులకు డ్రైనేజీలు నిర్మించాలనే ఆలోచన లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లలో నుండి వచ్చే వ్యర్థపు, మురికి నీరు రోడ్డుపైనే ప్రవహించడం వల్ల దోమలు, ఈగలు ఇండ్లలోకి రావడంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. అపరిశుభ్రతకు అడ్రస్ గా మారిందం. నిత్యం రోడ్డుపై నీరు వెళ్తుండడం తో పాకురు ఏర్పడి, ద్విచక్రవాహనాలు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వర్షాకాలం వస్తే . ఇళ్లలోకి నీరు చేరడం, ఇళ్ల ముందు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. సమస్యను పై స్పందించి డ్రైనేజీ నిర్మించాలని డిమాండ్ చేశారు. కాలనీ వాసులకు కనీసం తాగు నీరు లేకపొవడం దౌర్భాగ్యమని ,అసలు ఈ ప్రాంతానికి మిషన్ భగీరథ లైన్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాగు నీరు లేక భావి నీరు నేరుగా తాగడం వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారని, ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ, చిరంజీవి, మండల ఉపాధ్యక్షులు పల్లె బోయిన అభి, సహాయ కార్యదర్శి దాసరి ఉమేష్ లు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి మొగుళ్ళపల్లి మండల కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడుగా మెరుగు సురేష్ గౌడ్

## ప్రధాన కార్యదర్శిగా  బొల్లపల్లి రాజకుమార్



డిసెంబర్ 17 మేజర్ న్యూస్( సూర్య )జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ఈసీ సభ్యులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాలోని మొగుళ్లపల్లి మండల కమిటీ నిర్వహించారు.ఈ సందర్భంగా మొగుళ్ళపల్లి మండల కమిటీఅధ్యక్షుడుగా మెరుగు సురేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా, బొల్లేపల్లిరాజుకుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్ తో,ప్రోటోకాల్ సిస్టంతో ఎన్ ఎచ్ ఆర్ సి పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ఈసీ సభ్యులు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడుతూ ఈ సంస్థ పనిచేస్తుందని,జాతీయ మానవ హక్కుల కమిటీ ఏ పార్టీకి, ఏ సంఘాలకు అనుబంధం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట గట్టయ్య, జిల్లా అధ్యక్షులు దుంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలపాక నరేష్, జిల్లా కమిటీ సభ్యులు బీనవేని సాంబయ్య, సామాజిక ఉద్యమకారులు దొంతుల శ్రీనివాస్,కొయ్యల చిరంజీవి, వంగ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# నడికుడ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



## అందజేసిన దురిశెట్టి చందు. తిప్పర్తి సాంబశివరెడ్డి.

పరకాల రూరల్ డిసెంబర్ 17 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు. మంగళవారం బి ఆర్ ఎస్ నడి కూడ మండల అధ్యక్షులు చందు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో రైతన్నల పై జరుగుతున్నా అరాచకాలను, అణిచివేతల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుండి లగచర్ల రైతన్నలను కాపాడాలని భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిదర్శనం అని.రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు తిప్పర్తి సాంబశివరెడ్డి. మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వరి, మొక్కజొన్న, మిర్చి పంటలను క్షేత్ర సందర్శన







## పంటల సాగు పై రైతులకు అవగాహన

## వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్. ఉద్యానవన శాఖ అధికారి మధులిక

పరకాల రూరల్ డిసెంబర్ 17 మేజర్ న్యూస్: ననడికూడ మండల కేంద్రంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్, ఉద్యాన వన శాఖ అధికారి తాడూరి మధులిక లు మండల కేంద్రంలోని మిరప, మొక్కజొన్న, ఆయిల్ ఫామ్ పంటలను మరియు వరి పంట నర్సరీలను క్షేత్ర సందర్శన నిర్వహించారు. వరి, మిరప, మొక్కజొన్న, పంటల లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ప్రధానంగా మిరప పంటలో ఎర్రనల్లి, నల్ల తామర పురుగుల నివారణకు తయోమిథాక్సమ్ ఎకరానికి 250 మిల్లీ లీటర్స్, లేదా టోల్ ఫెన్ ఫైరిడ్ ఎకరానికి 400 మిల్లీ లీటర్లు, లేదా ఫ్లూక్సామెటామైడ్ ఎకరానికి 160 లీటర్లు పిచికారి చేయాలని రైతులకు సూచించారు. మరియు మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉధృతి నివారణకు కోరాజిన్ ఎకరానికి 60 మిల్లీ లీటర్ల చొప్పున పిచికారి చేసుకోవాలని తెలిపారు. మరియు ఆయిల్ ఫామ్ పంటలలో అధిక దిగుబడులు సాధించడానికి మొదటి మూడు సం"రాలలో వచ్చే ఆడ మరియు మగ పూలగుత్తుల ను క్రమం తప్పకుండా తీసి వేయాలన్నారు. అలాగే సూక్ష్మ ధాతుల లోప నివారణకు బోరాన్ మరియు మెగ్నీషియం పిచికారి చేయాలని తెలిపారు.వరి నారు మడులలో జింక్ లోపం నివారణకు రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ ను లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఒక ఎకరానికి సరిపడే నారుమడిని ఒక కేజీ నత్రజని, ఒక కేజీ బాస్వరం,0.5 కేజీ పొటాషియం వేసుకోవాలన్నారు. వరి నాటు వేసే వారం రోజులు ముందు 800 గ్రాము ల కార్బో ఫ్యూరాన్ గుళికలను వరి నారుమడిలో చల్లినట్లయితే కాండం తొలుచు పురుగులను నివారించవచ్చునని తెలిపారు. ఈ క్షేత్ర సందర్శనలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి జె. ప్రశాంత్, రైతులు ఈర్ల మధుకర్, వాంకె రాజు, లోకటి శ్రీనివాస్, మోకిడి రాజు, మొర్రి పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పల్లె ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా విజయ్ కుమార్

## నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏక్ శంకర్ మాదిగ



పరకాల రూరల్ డిసెంబర్ 17 మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పరకాల మండల ఇన్చార్జి ఏక శంకర్ మాదిగ ఆధ్వర్యంలో పరకాల మండలం కామారెడ్డి పల్లె మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ కమిటీకి నియామక పత్రాన్ని ఏకు శంకర్ మాదిగ అందజేశారు. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా హనుమకొండ విజయ్ కుమార్. అధికార ప్రతినిధిగా కోయిల కోకిల శ్రీకాంత్ మాదిగ. ఉపాధ్యక్షులుగా కొయ్యడ అఖిల్ మాదిగ .తిక్క రాజు మాదిగ. ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ కుమార్ మాదిగ . కార్యదర్శులుగా ఈర్ల శంకర్ మాదిగ. కనకం రాజు మాదిగ .కోశాధికారిగా బండారి రాజు మాదిగ .సలహాదారుగా బుర్ర రాజయ్య మాదిగ. పెండల చంద్రమౌళి మాదిగ. శ్రీపతి శ్రీను మాదిగ. వంగల లాల్ ప్రసాద్ మాదిగ .తిక్క బన్నీ మాదిగ.లను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిక్క శీను మాదిగ తిక్క శ్రీధర్ మాదిగ విష్ణు మాదిగ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మరియు కామారెడ్డి పల్లె గ్రామ రక్త బంధువులు కుల పెద్దలు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

## అందజేసిన బి ఆర్ ఎస్ నాయకులు

మొగుళ్లపల్లి డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య ) లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మొగుళ్ల పల్లి మండల కేంద్రంలో లోని అంబేద్కర్ విగ్రహానికి మండల బి ఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బల్గురి తిరుపతిరావు , మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య మాట్లాడుతూ. లగ చర్ల గ్రామ రైతులు కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు,తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన నికృష్టపు ప్రభుత్వం కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచు లు నైనకంటి ప్రభాకర్ రెడ్డి, దానబోయిన రాములు, సీనియర్ నాయకులు చెక్క శ్రీధర్, ముడుపు రవీందర్, దేవునూరి కుమార్, అన్నా రెడ్డి జగ్గారావు, మహమ్మద్ రహీం, రమేష్, తూముల నరేందర్, ఆయా గ్రామాల అధ్యక్షులు, మహమ్మద్ యాకోబు, ఇంగ్లీ రాజు, కత్తి రాజు, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాలు సరికావు

## కొత్త గూడ బి అర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,

## కొమ్మన బోయిన, వేణు యాదవ్.



కొత్తగూడ, డిసెంబర్ 17 (మేజర్ న్యూస్ (సూర్య)లగచర్ల రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాశవీకంగావ్యవహారిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్ ఆరోపించారు. మంగళవారంరోజున మండల కేంద్రం లో బిఆర్ఎస్ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్బంగా వేణు యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగానికి కాలరాస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదాని, తన అల్లుడి కోసం ఫార్మాసిటి అని ఇండస్ట్రియల్ అంటూ రోజుకో మాట మార్చుతూ గిరిజనుల భూములను భయభ్రాంతులకు గురి చేసి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. భూములు వదులుకోమని మొత్తుకున్న రైతులను జైల్లో పెట్టారని తెలిపారు. రైతు రాజ్యం అని చెప్పుకునే ప్రభుత్వం రైతులకు బేడీలు వేసిందని ఏద్దేవా చేశారు. థర్డ్ డిగ్రీ ప్రయోగించిన రేవంత్ ప్రభుత్వానికి లగచర్ల గిరిజన రైతుల ఉసురు తాకుతూందని విమర్శించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వేణు యాదవ్. అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ .రైతు బందు సమితి కన్వీనర్ భూక్య సంతోష్. మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి. మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ వెంకటేష్. మాజీ సర్పంచ్ బానోత్ కిషన్. సీనియర్ నాయకులు చింత అనిల్. మాలోత్ రావొజీ నాయక్. జిమ్మిడి శ్రీను. బానోత్ అశోక్. బాలకొమూరు. పెండ్లి సాయిలు తదితరులు పాలుగోన్నారు

# అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షుడిగా బొచ్చు నర్సయ్య



మొగుళ్లపల్లి డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య )దేశ, రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై మహిళలపై జరుగుతున్న సంఘటనలు అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులు విఫలమవుతున్నారని , దళితులను చైతన్య వంతులను చేస్తు వాటిని ఎదుర్కోవడానికి నేటి యువత ముందుకు రావాలని అందుకే గ్రామ స్థాయి నుంచి అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు.

మంగళవారం రోజున మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మంగళ పెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య విచ్చేసి అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షుడిగా బొచ్చు నర్సయ్య ను నియమించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ .దేశ రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై మహిళలపై దాడులు దౌర్జన్యాలు అవమానాలు అత్యాచారాలు హత్యలు చేసిన దుండగులను కఠినంగా శిక్షించడం లో విఫలం చెందడం వల్ల సంఘటనలు పునరావృతం అవుతున్నాయని , ఆవేదన వ్యక్తంచేశారు. దళితులపై మహిళలపై జరుగుతున్న సంఘటనలు ఎదుర్కోవడానికి గ్రామాల్లో దళితులను చైతన్య వంతులను చేస్తు భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగించాలని, గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయాలని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని భవిష్యత్ లో రద్దు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయని, కుల మతాలకు వివిద రాజకీయ పార్టీలకూ అతీతంగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని , అందుకు మనమంతా ఏకం కావాలన్నారు. అలాగే దళితులను కులం పేరు దూషించిన దాడులు దౌర్జన్యాలు చేసిన నిందితులపై ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు శనగరపు భద్రయ్య (బాబ్జి) తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

## మెనూ ప్రకారం ఆహారం అందించాలి

## మండల తహసిల్దార్ నాగరాజు





పరకాల రూరల్ డిసెంబర్ 17 మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నడి కూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలోని 4 అంగన్వాడి కేంద్రాలను మానిటరింగ్ ఆఫీసర్ మండల తహసిల్దార్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల పరిసర ప్రాంతాలను వంట చేసే ప్రదేశాన్ని వంట పాత్ర లను వండిన ఆహారాన్ని పరిశీలించి వారికి తగు సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు మెనూ ఆహారం అందించాలని అంగన్వాడీ పరిసర ప్రాంతాలలో ఎలాంటి చెత్త చేదారం పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రపరచుకోవాలని అన్నారు. అనంతరం అంగన్వాడీల విద్యార్థులతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే శ్రీదేవి అంగన్వాడీ టీచర్లు పి సరిత కోడెపాక సుప్రియ బి రజిని కుమారి ఎం లక్ష్మీ, ఆయాలు రాదా,వనజ,ముత్యాల, రమ, గర్భిణీ స్త్రీలు,పిల్లలు, తల్లులు పాల్గొన్నారు

## మలకపేట గురుకులాన్ని

## సందర్శించిన ఎస్ఎఫ్ఐ నాయకులు



పరకాల రూరల్ డిసెంబర్ 17 మేజర్ న్యూస్: పరకాల మండలం మలక పేట సాంఘిక సంక్షేమ హాస్టల్ ను ఎస్ఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు. అనంతరం ప్రిన్సిపల్ తో మాట్లాడి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ .మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ .మండల నాయకులు హేమంత్. పరకాల పట్టణ కార్యదర్శి కోగీల సాయి తేజ యశ్వంత్ బొచ్చు క్రాంతి. పాల్గొన్నారు.

## దగ్గు లచ్చమ్మ అంతిమయాత్రలో పాల్గొన్న నాగుర్ల



పరకాల రూరల్ డిసెంబర్ 17 మేజర్ న్యూస్: పరకాల పట్టణ వాస్తవ్యులు దగ్గు విజేందర్ రావు వారి తల్లి దగ్గు లచ్చమ్మ వయస్సు 65 మంగళవారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు దగ్గు లచ్చమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యుల ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారి వెంట జయపాల్ రెడ్డి భుజంగరావు నాగేశ్వరరావు బొచ్చు కుమార్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## నిరంకుశ పాలనను నిరసిస్తూ అన్నదాతలకు మద్దతు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పణ

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



దేవరుప్పుల డిసెంబర్ 17 ( మేజర్ న్యూస్ సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీ ఉపయోగించి.. జైలులో పెట్టడాన్ని నిరసిస్తూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు.. దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం బస్టాప్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రైతుల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు. నిరంకుశ పాలనను నిరసిస్తూ.. ప్రజలంతా అన్నదాతలకు మద్దతు తెలుపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అమానవీయ, అణచివేత ధోరణిని నిరసిస్తూ.. ప్రజలు రైతులకు మద్దతు తెలుపాలన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి.. జైలులో నిర్బంధించిన రైతులను విడుదల చేసే వరకు పోరాటం చేయాలన్నారు. రైతు లేనిది రాజ్యం లేదన్నారు. రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య ఆలకుంట్ల యాదగిరి పార్టీ ముఖ్య నాయకులు యువజన నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ సాధనకై కాకతి కథన బేరి పోస్టర్ ఆవిష్కరణ



ఇనుగుర్తి, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు పూసపాటి నాగముణి ఆధ్వర్యంలో మంగళవారం ఇనుగుర్తి మండల తాహాశీల్దార్ కార్యాలయం,స్థానిక ప్రభుత్వ పాఠశాల మరియు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ఆవరణంలో పాత పెన్షన్ సాధనకై సిపిఎస్ వద్దు ఓపిఎస్ ముద్దు అనే నినాదంతో చలో హన్మకొండ కాకతి కథన భేరి అనే పేరుతో పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాహాశీల్దార్ ఆకుల రవి,ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారి జంగా రూప రాణి,తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్,శంకర్,వినయ్,రమేష్,సందీప్,సిపిఎస్ ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విస్నూరు దేశ్ముఖ్ దొరలను గడగడలాడించిన విప్లవ యోధుడు













## త్యాగాల కుటుంబంలో జన్మించిన గొప్ప వీరుడు

## దర్శ్యా నాయక్ పోరాటపటిమ నేటి యువతకు స్ఫూర్తి

## గొప్ప వీరుడు దర్శ్యా నాయక్ పార్థివదేహానికి పలువురు నివాళులు

దేవరుప్పుల డిసెంబర్ 17 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు జాటోత్ దర్శ్యా నాయక్ (107) కున్నుమూశారు. కొంతకాలంగా అస్తవ్యస్తకు గురైన ఆయన సోమవారం తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. మంగళవారం పలువురు ప్రజాసంఘాల నాయకులు రాజకీయ నాయకులు ప్రముఖులు గ్రామస్తులు అభిమానులు తదితరులు ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దర్శ్యా నాయక్ మృతిదేహంపై ఎర్రజెండ కప్పి పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఫిరంగులై దేశ్ముఖ్ రాపాక రామచంద్రారెడ్డిని ఊరికించిన గొప్ప యోధుడు దర్గా నాయక్ అని, అతని సోదరుడు ఠాను నాయక్ కూడా పోరాటం చేసి అమరుడయ్యాడని, ఆ త్యాగాల కుటుంబంలో జన్మించిన గొప్ప వీరుడు దర్శ్యా నాయక్ అని కొనియాడారు. దర్శ్యా నాయక్ పెద్ద కోడలు పూలమ్మ తో పాటు సోదరులందరూ యుద్ధ వీరులై కదం తొక్కి. విష్ణు రామచంద్ర రెడ్డి ని మూత్రం పోయిన ఘనత ఈ కుటుంబానికే దక్కిందని వీర తెలంగాణ పోరాట యోధురాలు ఐలమ్మ పోరాటానికి కూడా దర్శ్యా నాయక్ అండగా ఉన్నాడని గుర్తు చేశారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధురాలు మల్లె స్వరాజ్యం కూడా దర్శ్యా నాయక్ గొప్పవీరుడని విసునూరు దేశముకు కుమారుడు జగన్మోహన్ రెడ్డిని జనగామ రైల్వే స్టేషన్ లో నరికి చంపిన గొప్ప వీరుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి దర్శ్యానాయకులు మిగిలారన్నారు.దర్శ్యా నాయకులు పోరాట పటిమను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం దర్శ్యా నాయక్ అంతిమయాత్రలో పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి వెంకట్ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యులు ఎండి అబ్బాస్ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ధర్మనాయక్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు శోభన్ నాయక్ సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి సింగారపు రమేష్ సిపిఐ మండల కార్యదర్శి ఇంటి వెంకట్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న నల్ల అరుణ బిల్లా తిరుపతిరెడ్డి సిపిఐ మండల కార్యదర్శి జిడి ఎల్లయ్య కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి బీఆర్ఎస్ పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న సీఐ మహేందర్ రెడ్డి ఎస్ఐ సృజన్ కుమార్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు ప్రముఖులు గ్రామస్తులు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న నగదు విలువైన పత్రాల అందజేత. ఏసిపి సతీష్ బాబు

## బాధితునికి అప్పగించిన ఏసిపి సతీష్ బాబు. సీఐ క్రాంతి కుమార్ పోలీస్ వారికి పలువురు అభినందనలు

పరకాల రూరల్ డిసెంబర్ 17 మేజర్ న్యూస్: నడికుడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన రాజు నగదు విలువైన పత్రాలు బ్యాగుల పోగొట్టుకోవడం జరిగిందని పరకాల పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు చేయగా వారి ఫిర్యాదు మేరకు పరకాల అసిస్టెంట్ కమిషనర్ సతీష్ బాబు మరియు సిఐ క్రాంతి కుమార్ ఆదేశాల మేరకు పరకాల పోలీసులు సీసీ కెమెరాలు ఆధారంగా పట్టుకోవడం జరిగింది. పోలీస్ వారి వివరాలకు ప్రకారం నడికుడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి రిలీఫ్ హాస్పిటల్ కి వెళ్లి తిరిగి నర్సక్కపల్లి గ్రామానికి ఆటోలో బయలుదేరి రాగా. పరకాలలో బ్యాగు మర్చిపోయి ఆటో దిగినాడు. ఆ తర్వాత ఆటో వెళ్లిపోగా అతడు తన బ్యాగ్ ఆటోలో ఉన్నట్టు గుర్తించి. పరకాల పోలీసు వారిని సంప్రదించగా పరకాల పోలీసు వారు సీసీ కెమెరాలను ఉపయోగించి ఆటోను ట్రేస్ చేసి ఆ ఆటోలో ఉన్న బ్యాగును అందులో ఉన్న 30000 రూపాయల నగదు, విలువైన పత్రాలను బాధితునికి తిరిగి అప్పజెప్పడం జరిగింది. అని తెలియజేశారు. అతి



తక్కువ సమయంలో పోగొట్టుకున్న నగదు విలువైన పత్రాలను అప్పజెప్పిన పోలీస్ వారికి రాజు మరియు పలువురు అభినందనలు తెలియజేశారు. చాకచౌక్యంగా సీసీ కెమెరాలు ఆధారంగా పట్టుకున్న పోలీసులను ఏసిపి సతీష్ బాబు సీఐ క్రాంతి కుమార్ అభినందించారు

## జడ్.పి.హెచ్.ఎస్. పోగుళ్లపల్లి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఇఓ అంద్రు .రవీందర్ రెడ్డి.









కొత్తగూడ డిసెంబర్ 17 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలంలోని పోగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మంగళవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని తరగతి గదులను వంటశాలను ఆవరణనును పరిశీలించి అభివృద్ధి పనుల పై ఆయన ఆరా తీశారు. పదవ తరగతిలో ఉత్తమమార్కులు వచ్చేలా విద్యార్థులకు బోధన అందించాలకు ఉపాధ్యాయుల నుసూచించారు.మహబూబాబాద్ జిల్లా ను రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలలో ప్రథమ స్థానంలో నిలవాలని దానికి మనమందరం కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు పదవ తరగతి విద్యార్థులు నాలుగు సూత్రాలు పాటించాలని రెగ్యులర్గా పాఠశాలకుహాజరు కావాలని పాఠ్యాంశాల వారిగా స్లిప్ టెస్టులు రాయాలని, గ్రూపులుగా విభజించుకుని గ్రూప్ డిస్కషన్ ద్వారా కఠిన ప్రశ్నలకు సమాధానం కనుకోవాలని, ఎక్కువగా రాయడం ప్రాక్టీస్ చేయడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు అని, అలాగే ప్రతిభ ఎవరి సొత్తు కాదని ధనికులైన బీదలైన సమానమైన ఐక్యంగా ఉంటుందని విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి ఉన్నతమైన శిఖరాలకు వెళ్లాలని ఈ పాఠశాల నుండి గొప్ప గొప్ప వ్యక్తులు తయారయ్యారని వారిని ఆదర్శంగా తీసుకొని ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు 10/10 గ్రేట్ తో మంచి ఫలితాలను 9.8 శాతం తగ్గకుండా సాధించాలని కోరారు. స్టడీ మెటీరియల్ అందించినందుకు మరియు పదవ తరగతి విద్యార్థులు 28కి 28 మంది 100% హాజరు కావడంతోపాఠశాలప్రధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్ రావుని,ఉపాధ్యాయులను డిఇఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో, ఎంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు ఎన్ భాస్కర్ సుమన్ డి సుధాకర్ ఎం రాజ్ కుమార్ ఎండి పాషా మియా వి నరసయ్య ఓ సాంబయ్య ఎం రాంబాబు ఏ వసంత జెమ్మిలాల్ ఎం సూరయ్య సిహెచ్ దేవి బి శ్రీలత ఏ మాధవి మీ మదన్మోహన్ టి బిక్షపతి, పి.ఎస్ హేచ్ఎం ఈ చంద్రయ్య ఎల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను నెరవేర్చాలి

**రాష్ట ప్రభుత్వం వెంటనే అర్హులైన**

**పేదవారికి ఇళ్లస్థలాలు కేటాయించాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**




**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య:**కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. సిపిఐ హనుమకొండ మండల కౌన్సిల్ సమావేశం మంగళవారం కండె నర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలైన అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు తోపాటు పక్కా ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తామని సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ఇళ్ల స్థలాలు పక్క ఇల్లు నిర్మాణం కోసం డబ్బులు విడుదల చేసి వారిని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర పునర్ విభజన హామీలను అమలు చేయక తెలంగాణ రాష్ట్ర మునుతీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని, హైదరాబాద్ తర్వాత పెద్ద నగరంగా వరంగల్ మహానగరం వేగంగా విస్తరించడం వల్ల భారీ పరిశ్రమలు తమ పెట్టుబడులను పెడుతున్నారని అన్నారు. పేదలు వేసుకున్న గుడిసెలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి పక్కా ఇండ్ల నిర్మాణం కోసం డబ్బులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ పార్టీ పట్టున్న వివిధ డివిజన్ లో పోటీచేసి కార్పొరేషన్ లో ప్రాతినిధ్యం వహించేందుకు పార్టీ అభ్యర్థులనుగెలిచేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రశ్నించే గొంతు గా పనిచేసే సిపిఐ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. నగరంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని బిక్షపతి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సిపిఐ మండల కార్యదర్శి యేషబోయిన శ్రీనివాస్, కర్రే లక్ష్మణ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు,కొట్టె పాక రవి,సుదర్శన్, ప్రభాకర్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యత కుటుంబాలు అధైర్యపడొద్దు





**కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది**

**- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

దేవరుప్పుల డిసెంబర్ 17 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చింత శ్రీకాంత్ ఇటీవల ద్విచక్ర వాహనం నడుపుకుంటూ వెళుతుంటే తాటిచెట్టుకు ఢీకొట్టుకుని మరణించాడు. మండల కేంద్రంలోని కొత్తవాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పుల ఐలయ్య (బంగ్ల) తల్లి ఉప్పుల ఎల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా మంగళవారం వారి చిత్రపటాలకు వేరువేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పులిగల్ల వెంకన్న జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండుకృష్ణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ ఎండి గులాం రసూల్ నాయకులు ఆవుల సురంజన్ రెడ్డి ఓడపెల్లి రవీందర్ రెడ్డిరాజుల రమేష్ బోనగిరి యాకస్వామి దావెర అనిల్ మోలుగూరి రమేష్ ఉప్పుల ఉప్పలయ్య రతన్ జీ ఓడపెల్లి పుల్లయ్య జక్కుల గంగరాజు నీలారపు వెంకన్న పులిపంపుల భాస్కర్ లొడంగి వెంకన్న పులిగిల్ల అశోక్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు మాసంపల్లి సాత్విక్ లోడంగి అశోక్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గనుపాక ప్రదీప్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ మాసంపల్లి సాత్విక్ లోడంగి అశోక్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా నిలుస్తుంది





**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

దేవరుప్పుల డిసెంబర్ 17 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. మంగళవారం మండలంలోని ధర్మగడ్డ తండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త భూక్య బన్సియా ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అనంతరం కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మొలుగూరి యాకయ్య ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి గాయాలు కాగా చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి ఇంటికి వెళ్లి అతనిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య ఆలకుంట్ల యాదగిరి నాయకులు కూతాటి నరసింహులు అనంతోజు కృష్ణమూర్తి చిలుపురం సోమయ్య తీగల సత్తయ్య బస్వ వెంకన్న చింత యాదగిరి మేకల సంపత్ నీలారపు వేణు బానోత్ రాజన్న మండల యూత్ అధ్యక్షులు బానోతు నవీన్ నాయక్ భాషిపాక అబ్బయ్య దుబ్బాక రత్నాకర్ రెడ్డి రెడ్డిరాజుల అబ్బ సాయిలు జోగు అయిలుమల్లు ఎల్లబోయిన గిరి యాదవ్ మోలుగూరి సోమనర్సయ్య తాటిపల్లి మహేష్ చింత సోమయ్య గేమా నాయక్ లొడంగి వెంకటేశ్వర్లు సులుగూరి మహేష్ తాళ్లపల్లి మహేష్ ఎండి యాకూబ్ పాషా కారుపోతుల గిరి రాజిరెడ్డి జోగు కిరణ్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీకి మూకుమ్మడి రాజీనామా




### సిపిఎం ఏరియా కార్యదర్శి

### మాలోతు సాగర్ బహిష్కరణ కు నిరసనగా

### ఏరియా కమిటీ సభ్యులు,శాఖ కార్యదర్శులు

### ప్రజాసంఘాల బాధ్యులు రాజీనామా

వరంగల్ ప్రతినిధి డిసెంబర్17 మేజర్ న్యూస్(సూర్య)రంగసాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ ను సిపిఎం పార్టీ నుండి బహిష్కరణ చేయడం తో రంగశాయిపేట ఏరియా శాఖ చెందిన సిపిఎం పార్టీ నాయకులు కొంత మంది నిరసన గా రాజీరామా చేయడం జరిగింద్యింలో మంగళవారం రోజున ఏరియా కమిటీ సభ్యులు,శాఖ కార్యదర్శిలు ప్రజాసంఘాల బాధ్యులు మూకుమ్మడిగా సిపిఎం పార్టీకి రాజీనామా చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏరియా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాలోతు సాగర్ ను పార్టీ నుండి బహిష్కరించినట్లు సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య ఇచ్చిన పత్రిక ప్రకటనను చూసి వ్యతిరేకిస్తూ అందుకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రంగశాయిపేట ఏరియా కార్యదర్శి సాగర్,కమిటీ సమిష్టి కృషితో పార్టీని వరంగల్ నగరంలో,ఈ ప్రాంతంలో బలోపేతం చేసిన విషయం ప్రతి వ్యక్తికి,సిపిఎం పార్టీ నాయకత్వానికి తెలుసనే విషయాన్ని గుర్తు చేశారు.పార్టీని బలోపేతం చేయడం,సభ్యులను సభ్యత్వాల ను పెంచడం, గుడిసెలు వేయించడం ఏరియా కార్యదర్శి ఎం సాగర్ చేసిన తప్పా అని ఏరియా కమిటీ సభ్యులు సిపిఎం నాయకత్వాన్ని ప్రశ్నించారు.సిపిఎం పార్టీలో నీతి నిజాయితీ గా పనిచేస్తున్న కామ్రేడ్ మాలోతు సాగర్ ఎదుగుతున్న తీరు ను ఓర్వలేక పార్టీలో ఉన్న కొంతమంది పనిగట్టుకొని చేడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. మా నాయకుడి ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇలాంటి తప్పుడు నిర్ణయాలు చేస్తున్నారని,గతంలో కూడా సిపిఎం పార్టీకి మాకు ఏలాంటి సంబంధం లేదంటూ జిల్లా కార్యదర్శి పత్రిక ప్రకటన చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఆ సమయంలో జరిగిన తప్పుడు విషయాన్ని రాష్ట్ర పార్టీ కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం దృష్టికి తీసుకెళ్లడం ఆ సమస్యను వారు పరిష్కరించకముందే ఏరియా కార్యదర్శి పై బహిష్కరణ వేటు వేయడం పత్రిక ప్రకటన చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.ఈ పరిణామం పార్టీకి తీరని నష్టం కలిగిస్తుందని తెలిపారు.ఈ సందర్బంగా మా ఏరియా కమిటీ నాయకత్వానికి జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ రంగశాయిపేట ఏరియా సిపిఎం పార్టీ నుండి ఐదుగురు ఏరియా కమిటీ సభ్యులు,పది హేను మంది శాఖ కార్యదర్శిలు, ప్రజాసంఘాల బాధ్యులు మూకుమ్మడిగా రాజీనామా చేయడం జరిగిందని తెలిపారు.

# పరకాలలో వైయస్ షర్మిల జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేసిన

### ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్...



పరకాల రూరల్ డిసెంబర్ 17 మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు పరకాల పట్టణ కేంద్రంలోని సిఎస్ఐ బేతల్ ఆశ్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాల పెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి వైఎస్ షర్మిల కు మల్లేశం గౌడ్ ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టం కట్టడం ఖాయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో రాజన్న రాజ్యం రావాలంటే ఆంధ్రప్రదేశ్ వైఎస్ నాయకత్వం వర్ధిల్లాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలోపరకాల పట్టణ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్ పసుల లావణ్య రమేష్ బండి రాణి సదానందం మార్క ఉమాదేవి రఘుపతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండ్రె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### తొర్రూరు పట్టణ కేంద్రంలో

### పెద్ద ఎత్తున వాహన తనిఖీలు

### జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్ ఆదేశాల మేరకు

### సిఐ జగదీష్ ఆధ్వర్యంలో




తొర్రూర్ డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) తొర్రూరు సిఐ జగదీశ్ ఆధ్వర్యంలో అన్ని పట్టణంలో సంచరిస్తున్న వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి అనుమతి పత్రాలు మరియు నెంబర్ ప్లేట్ లేని వాటిని గుర్తించి వాటిని పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నామని. అన్నారు. ప్రజలు ఎలాంటి పత్రాలు లేని వాహనాలు కొనటం గాని అమ్మటం గాని చేయకూడదని డ్రైవింగ్ లైసెన్స్ లేనిది నడపకూడదని చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్లమీద తిరగ నీయకూడదని తల్లిదండ్రులకు సూచించారు.

# పరకాల పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్






### రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో కలిగి

### ఉండాలి.. ఏసిపి సతీష్ బాబు

పరకాల రూరల్ డిసెంబర్ 17 మేజర్ న్యూస్: నూతనంగా పరకాల అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సతీష్ బాబు పరకాల పోలీస్ స్టేషన్ లో పరకాల నడి కూడ మండలాల పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి రౌడీ షీటర్లతో మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని, ఎలాంటి నేరాలకు పాల్పడదని సత్ప్రవర్తనతోనే కలిగి ఉండాలనిసూచించడం జరిగింది.ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడినట్లు తెలిస్తే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ క్రాంతి కుమార్ ఎస్ఐలు రమేష్, శివకృష్ణ. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.